

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 24-12-2025 పేజీలు : 17




# భారత్ అద్భుత విజయం

విశాఖ వేదికగా చెలరేగిన భారత్ మహిళా క్రికెటర్లు

- టి20 మ్యాచ్ లో సత్తా చాటిన భారత్ మహిళా జట్టు
- శ్రీలంకతో జరిగిన వరుస రెండు మ్యాచ్ లలో విజయం సాధించిన భారత్ భారత్
- బౌలర్ల దాటికి తక్కువ స్కోరుకే అ వుట్ అయిన శ్రీలంక
- 12 ఓవర్లకే విజయ కేతనం ఎగరవేసిన భారత్

2వ పేజీలో

# రిజిస్ట్రేషన్ శాఖపై ఏసీబీ పంజా



- సబ్ రిజిస్ట్రార్ ల కార్యాలయాల పై ఫోకస్
- ఏకకాలంలో ఆకస్మిక సోదాలు
- సంబంధిత అధికారులు, సిబ్బందికి చెందిన 14 నివాస ప్రాంతాల్లో తనిఖీలు
- విశాఖలోని తనిఖీలు చేపట్టిన అధికారులు



2వ పేజీలో

# 16వ శతాబ్దపు నాటి శ్రీరాముడి విగ్రహం



3వ పేజీలో

# భీమిలి పోలీసులపై విమర్శలు?



- కేసులో పురోగతి శూన్యం
- సిపి ఆదేశించిన కేసులో కనిపించని పురోగతి
- పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి
- రౌడీ షీటర్ల పై నిఘా కరువాయే
- రాజకీయ నాయకుల జోక్యం?

(వార్త 3వ పేజీలో )



# హార్బర్ ఏసీపీ హెడ్ క్వార్టర్‌కు అటాచ్

- ఇటీవలే హార్బర్ సిబ్బంది తో దురుసు ప్రవర్తన అంటూ ఆరోపణలు..!!

6వ పేజీలో

# రిజిస్ట్రేషన్ శాఖ పై ఏసీబీ దూకుడు..

- **గత నెల తనిఖీలలో నాలుగు కేసులు నమోదు**
- **ఆ కేసుల విచారణలో రాష్ట్రవ్యాప్తంగా సోదాలు**
- **తనిఖీలలో భారీ స్థాయిలో ఆస్తులు గుర్తింపు**
- **విశాఖ లో కోట్లాది రూపాయలు ఆస్తుల గుర్తింపు..!**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అవినీతి నిర్మూలన విషయంలో ఏసీబీ దూకుడును పెంచింది. అందులో భాగంగా ఏపీలోని పలు సబ్ రిజిస్ట్రార్ లు కార్యాలయాల సిబ్బందికి సంబంధించిన అవినీతిపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.మంగళవారం ఏకకాలంలో సబ్ రిజిస్ట్రార్ లతో పాటు కార్యాలయ సిబ్బంది నివాసాల్లో తనిఖీలను నిర్వహించింది. సంబంధిత అధికారులు, సిబ్బందికి చెందిన 14 నివాస ప్రాంతాల్లో సోదాలను చేపట్టింది. గత నెల కూడా రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలను నిర్వహించింది. ఈ తనిఖీల్లో దొరికిన ఆధారాలతో 4 కేసులను కూడా నమోదు చేసింది. ఈ క్రమంలో మంగళవారం విశాఖలోని చౌట్రీ పరిధిలో అలాగే విజయనగరం జిల్లాలోని భోగాపురం, అనంతపురం జిల్లా చిలమత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్ల సబ్ రిజిస్ట్రార్ లు, కార్యాలయాల సిబ్బందికి సంబంధించిన నివాసాల్లో సోదాలను చేసి కీలక డాక్యుమెంట్లను సేకరించినట్లు తెలుస్తోంది.భోగాపురం సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ ఇంట్లో ఏసీబీ సోదాలను నిర్వహించగా పలు కీలక డాక్యుమెంట్లు దొరికినట్లు సమాచారం. ఆ ఆధారాలతో సబ్ రిజిస్ట్రార్ నివాసాల్లో ఏసీబీ తనిఖీలను నిర్వహించింది. ఈ క్రమంలో సబ్ రిజిస్ట్రార్ కు సంబంధించినవిగా అనుమానిస్తున్న రూ.15లక్షల నగదు, బంగారం ఓ ప్రైవేటు ఏజెంట్ ఇంట్లో లభించాయి. వాటిని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కీలక ఆధారాలను సేకరించారు.సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో అవినీతి అనకొండలు..

### సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి.

ఈ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై ఓ వైపు ఏసీబీ అధికారులు దాడులు జరుపుతున్నా అధికారుల తీరు మాత్రం మారడం లేదు.గతంలో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు జరిపి అధికారులపై వేటు వేశారు. అయినా అక్కడ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారుల తీరులో మార్పు రాలేదు.ఈ కార్యాలయాల్లో డాక్యుమెంట్‌కో ఓ రేట్‌ను ఫిక్స్ చేసి మరీ వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కొందరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు డాక్యుమెంట్ రైటర్లతో కుమ్మక్కై అక్రమ వ్యాపారానికి తెరలేపుతున్నారు. దళారులను అడ్డం పెట్టుకుని అధికారులు సాగిస్తున్న అవినీతి దందా రోజురోజుకూ పెరుగుతున్నది. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ప్లాట్ల క్రయవిక్రయాలు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.ప్రజలను పెద్ద ఎత్తున వచ్చిన ఫిర్యాదుల మేరకు మళ్లీ గత నెల నవంబర్ నుంచి పూర్తిస్థాయిలో రంగంలోకి దిగి ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.

### సబ్-రిజిస్ట్రార్లు వారి సిబ్బంది నివాసాలపై ఎ.సిబి తనిఖీలు..

గత నవంబర్ నెలలో చేపట్టిన తనిఖీలలో లభించిన ఆధారాల మేరకు ఈ మంగళవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ సోదాలు నిర్వహించడం జరిగింది.సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బందికి సంబంధించిన పద్నాలుగు నివాస ప్రాంతాలలో ఈ సోదాలు జరిగాయి.తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో ఎ.సి.బి నాలుగు క్రిమినల్ కేసులు నమోదు చేసింది.తనిఖీల సందర్భంగా వివిధ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బంది వద్ద నుండి భారీ మొత్తంలో లెక్కచూపని నగదును ఎ.సి.బి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మంగళవారం ఆ కేసులలో భాగంగానే ఏసీబీ రంగంలో దిగి మళ్లీ సోదాలు చేపట్టింది.

### విశాఖలో సోదాలు..

విశాఖపట్నం లోని జగదాంబ సెంటర్ ( చౌట్రి ) లో ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కథనాల నవంబర్లో ఐదు అలాగే ఆరు తేదీలలోసదరు రిజిస్ట్రార్ కార్యాలయంపై నిర్వహించిన సోదాల్లో రూ.10,000 లు లెక్కచూపని నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో భాగంగా ఈరోజు అనగా తేది.ఈ మంగళవారం నాడు ఎ.సి.బి అధికారులు సదరు ఆఫీసు జాయింట్ సబ్-రిజిస్ట్రార్ అయిన ఎస్. మోహన్ రావు అలాగే ఇద్దరు సిబ్బంది నివాస ప్రాంతాలలో నాలుగు చోట్ల సోదాలు నిర్వహించినారు.

ఇతర జిల్లాలో కూడా కొనసాగిన సోదాలు..

విజయనగరం జిల్లా, భోగాపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై,అనంతపురం జిల్లా, చిలమత్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై,ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.సబ్ రిజిస్ట్రార్ ల అలాగే వారి సిబ్బంది ఇళ్లలో ఒకేసారి ఈ తనిఖీలు చేపట్టారు.ఏసీబీ ఒక్కసారిగా ఇలా విరుచుకు పడటంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో పనిచేసే అధికారులు ఇతర సిబ్బంది భయానికి గురయ్యారు. నెల రోజుల వ్యవధిలో మళ్లీ ఏసీబీ ఏకకాలంలో ఏకపక్షంగా నిర్వహించిన స్వధాలతో బెంబేలెత్తిపోయారు.ఎక్కువగా అవినీతి జరిగే శాఖక కావడంతో ఏసీబీ పూర్తిస్థాయిలో దృష్టి సారించడం జరిగింది.ఏ ఏ జిల్లాలో ఫిర్యాదులు వచ్చాయో ఆ మేరకు ఆ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.ఎవరిని వదిలిపెట్టకుండా ప్రతి ఒక్కరిపై ఏసీబీ ఉచ్చు బిగిస్తుంది.

### ఎలాంటి భూములనైనా రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు ?..

ఈ కార్యాలయాల్లో కొందరు అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి లంచం ఇస్తే ఎలాంటి భూములనైనా రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నిషేధిత జాబితాలో ఉన్న భూములతోపాటు కోర్టు కేసుల్లో ఉన్న భూములనూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, డాక్యు మెంట్ రైటర్ల కనుసన్నుల్లో నడుస్తున్నాయి. వీరు ప్రతి ఫైల్‌కు ఇంత మొత్తామని ఫిక్స్ చేసి మరీ వసూలు చేసి అధికారులకు ఇస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సామాన్యులు కార్యాలయాలకెళ్తే పలు కొర్రీలు పెట్టి రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నారని ,అదే డాక్యుమెంట్ రైటర్లు, రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ద్వారా వెళ్తే పనులు త్వరగా జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎ.సిబి తనిఖీలలో భారీగా ఆస్తులు గుర్తింపు..

రాష్ట్రంలోనిసబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పై మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో కొన్ని ఆస్తులు గుర్తించడం జరిగింది.అలాగే నగదు కూడా గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగింది.గత నెలలో చేపట్టిన తనిఖీలలో భాగంగా చేపట్టిన విచారణ అనంతరం వెలుగు చూసిన అంశాలపై దృష్టి సారించిన ఏసీబీ మళ్లీ ఆకస్మిక సోదాలు చేపట్టింది.విశాఖపట్నంలోని జగదాంబ సెంటర్ ( చౌట్రి సమీపంలో) ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై నమోదు చేసిన కేసుకు సంబంధించి, సిబ్బంది అయిన టి.



సుధారాణి (జూనియర్ అసిస్టెంట్), బి. ఆనంద కుమార్ (ఆఫీస్ సబార్డినేట్) నివాసాల్లో నిర్వహించిన సోదాల్లో ఒక్కొక్కరికి సుమారు రూ.1 కోటి విలువైన ఆస్తులు వున్నట్లు గుర్తించబడ్డాయి. అలాగే, సబ్-రిజిస్ట్రార్ ఎస్. మోహన్ రావు నివాసంలో స్థిరాస్తులు , మోటారు వాహనాల రూపంలో అనేక ఆస్తులు గుర్తించబడ్డాయి. ఆస్తులకు సంబంధించిన అన్ని కీలక పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలను అవినీతి నిరోధకశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.విజయనగరం జిల్లా, భోగాపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ తరఫున అక్రమ వసూళ్లు సేకరించేందుకు నియమించుకున్న ప్రైవేట్ వ్యక్తులపై నమోదు చేసినకేసుకు సంబంధించి, నిందితుడిగా కూడా ఉన్న ప్రైవేట్ వ్యక్తి ఆలేటి కనక రాజు నివాసంలో నిర్వహించిన సోదాల్లో రూ.18,10,110లు నగదు, సుమారు 522.88 గ్రాముల బంగారు ఆభరణాలు, ఇతర రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు , మోటారు వాహనాలు గుర్తించబడ్డాయి. అలాగే, భోగాపురం జాయింట్ సబ్-రిజిస్ట్రార్ పి. రామకృష్ణ , ఆయన కార్యాలయ సిబ్బంది నివాసాల్లో స్థిరాస్తులు, మోటారు వాహనాల రూపంలో అనేక ఆస్తులు గుర్తించబడ్డాయి. ఆస్తులకు సంబంధించిన అన్ని కీలక పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలను అవినీతి నిరోధకశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఇక అనంతపురం జిల్లా, చిలమత్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై నమోదు చేసినకేసుకు సంబంధించి, సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జ్ ఎస్.ఆర్.ఓ. అయిన మీనుల ప్రసాద్ బాబు నివాసంలో నిర్వహించిన సోదాల్లో స్థిరాస్తులు,మోటారు వాహనాల రూపంలో అనేక ఆస్తులు గుర్తించబడ్డాయి. ఆస్తులకు సంబంధించిన అన్ని కీలక పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలను అవినీతి నిరోధకశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై నమోదు చేసిన కేసుకు సంబంధించి, సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జ్ సబ్-రిజిస్టార్ అయిన షేక్ మహమూద్ నివాసంలో నిర్వహించిన సోదాల్లో స్థిరాస్తులు మరియు మోటారు వాహనాల రూపంలో అనేక ఆస్తులు గుర్తించబడ్డాయి. ఆస్తులకు సంబంధించిన అన్ని కీలక పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలను అవినీతి నిరోధకశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకొన్న అన్ని రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు , ఇతర పత్రాలను అవినీతి నిరోధకశాఖ అధికారులు కుణ్ణంగా పరిశీలన చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

# శ్రీలంకపై భారత్ ఘన విజయం..

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శ్రీలంక మహిళా జట్టుతో విశాఖ వేదికగా మంగళవారం జరిగిన రెండో టీ20లో మ్యాచ్ లో భారత మహిళా జట్టు విజయకేతనం ఎగురవేసింది.12 ఓవర్లకి మూడు వికెట్ల నష్టంతో భారత్ సునాయాస విజయం సాధించింది. టీమిండియా బౌలర్లు శ్రీలంక బ్యాట్స్మెన్ ను కట్టడి చేయడంలో సత్తా చాటారు.శ్రీలంక తక్కువ స్కోరుకే అవుట్ అయ్యే విధంగా అద్భుతంగా బౌలింగ్ చేశారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్.. శ్రీలంకను స్వల్ప స్కోర్‌కే పరిమితం చేసింది. దీప్తి శర్మ స్థానంలో జట్టులో వచ్చిన స్నేహ్ రాణా అద్భుతంగా బౌలింగ్ చేసింది.వైష్ణవి శర్మ, శ్రీ చరణి , క్రాంతి గౌడ్ కూడా రాణించారు. అరుంధతి రెడ్డి , అమన్‌జోత్ కౌర్ పర్వాలేదనిపించారు. భారత బౌలర్లు సమిష్టిగా రాణించడంతో లంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు కూడా చెలరేగిపోయారు. ఏకంగా ముగ్గురిని రనౌట్ చేశారు. అమన్‌జోత్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి వికెట్ కీపర్ రిచా ఘోష్‌కు అద్భుతమైన త్రోలు అందించి ముగ్గురిని రనౌట్ చేశారు. లంక ఇన్నింగ్స్‌లో హర్షిత సమరవిక్రమ (33) టాప్ స్కోరర్‌గా నిలిచింది.కెప్టెన్ చమారి (31), హాసిని పెరీరా (22), కవిష దిల్హరి (14), కౌషిని (11) అతి కష్టంమీద రెండంకెల స్కోర్లు చేశారు. విష్మి గౌతమ్ (1), నీలాక్షి (2), కావ్యా కవింది (1) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. శశిని డకౌటైంది.కాగా, ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో కూడా శ్రీలంక తొలుత బ్యాటింగ్ చేసి స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. తర్వాత బ్యాటింగ్ కి దిగిన భారత్ ప్లేయర్లలో స్మృతి మందాన (14), షఫాలీ వర్మ (69),జెమిమా (26),కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (10), రిచా ఘోష్ (1)పురుగులు చేసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు.మాచ్ ఆఫ్ ద ప్లేయర్ గా షపాలి వర్మ ఎంపికైంది.ఇదే విశాఖ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.ఇక మంగళవారం నాడు జరిగిన రెండో మ్యాచ్ లో కూడా భారత్ అద్భుత విజయం సాధించింది.



# భీమిలి పోలీసులు పై విమర్శలు?

**పద్మనాభం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాలోని ఎంతో ప్రతిష్ట కలిగిన ప్రాంతాల్లో భీమిలి ప్రాంతం ఒకటి. ఎంతో ప్రత్యేకత ఉన్న ఈ భీమిలి ప్రాంతంలో నిన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఆనందపురం గోమాంసం విషయం ఒకవైపు భీమిలి నియోజకవర్గానికి ఉన్న ప్రతిష్టతకు తూట్లు పొడిచిన విషయం తెలిసిందే. మరొకవైపు భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగమారిపేట లో బహిరంగంగా టేబుల్లు వేసుకుని, క్యాష్ కౌంటింగ్ మిషన్ పెట్టుకొని మరీ జూదం ఆడడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా సందర్భాల్లో విశాఖపట్నం అభివృద్ధిలో భీమిలి ప్రాంతం కీలక పాత్ర పోషించునున్నట్లు ప్రస్తావించడం జరిగేది. సముద్ర తీర ప్రాంతానికి ఆనుకొని ఉన్న ఈ భీమిలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉన్నత స్థానాన్ని కల్పించాలని ఆశ పడుతున్న భీమిలి ప్రాంత ప్రజల ఆశలు ఆవిరి అయిపోతున్నాయి. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం, వాటిని స్థానిక పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తుండడంతో భీమిలి పోలీసులపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. సిపి ఆదేశించిన కేసులో కనిపించని పురోగతి ఆదివారం భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి మంగమారిపేట లో బహిరంగంగా జూదం ఆడటం, మద్యపానం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలపై విశాఖపట్నం సిపి శంఖబ్రత భాగ్చి దృష్టి సారిస్తే గానీ కేసు నమోదు చేయలేదని, పోలీస్ బాస్ దృష్టి సారిస్తే గానీ భీమిలి పోలీసులకు కనీసం ఈ బహిరంగ జూదాలపై సమాచారం అందలేదని, పోలీస్ బాస్ దృష్టి సారిస్తే తప్ప భీమిలి పోలీసులు పనిచేయరా అని స్థానికంగా ఉన్న ప్రజలు చర్చించుకునే పరిస్థితి నెలకొంది. ప్రతి సమస్యపై సిపి దృష్టి సారిస్తే భీమిలి లో పోలీస్ స్టేషన్ ఎందుకనే విమర్శలు భీమిలి పోలీసులపై వెల్లువెత్తుతున్నాయి. మరీ ముఖ్యంగా మంగమారిపేటలో ఒక ప్రైవేటు రిసా.ర్ట్ లో నిర్వహించిన ఈ బహిరంగ జూదం పై త్వరతగతిన దర్యాప్తు చేయాలని సిపి భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు ఆదేశించినప్పటికీ, దర్యాప్తు మాత్రం నత్తనడకన సాగుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. పదిమంది గుమిగూడితే ఉపేక్షించని పోలీసులు సుమారు 700 మంది పిక్నిక్ నిర్వహించడంపై భీమిలి పోలీసుల దృష్టికి రాలేదని చెప్పటం విడ్డూరంగా ఉందని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. రోజువారి కూలీలు, ఆటో డ్రైవర్లు రోజంతా కష్టపడి సాయంత్రం వేళ పొరపాటున ఎక్కడైనా బహిరంగంగా మద్యపానం సేవిస్తే వెంటనే కేసు నమోదు చేస్తారని, అలాంటిది ఇంత బహిరంగంగా పేకాట ఆడటం, మద్యపానం సేవించిన వారిపై మాత్రం భీమిలి పోలీసులు కపట ప్రేమ చూపిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధం లేకపోయినా సివిల్ కేసులలో తల దూర్చే పోలీసులు, ఇలా భీమిలి ప్రాంతం యొక్క ప్రతిష్టను దెబ్బతీస్తున్న ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై మాత్రం దృష్టి పెట్టరనే విమర్శలు వినిపిస్తున్నాయి. భీమిలి లో పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి భీమిలి పోలీస్ స్టేషన్ పరిధి మంగామారిపేటలో ఆదివారం బహిరంగంగా జూదం ఆడిన విషయం మరువకముందే, మంగళవారం భీమిలి ప్రాంతంలో చిలకా వారి వీధిలో పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.12,150 నగదును, అంతేకాకుండా దాకమర్రి గ్రామంలో అనధికార గుల్లాట (బల్లాట) స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి, జూదం ఆడుతున్నటువంటి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.2,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం భీమిలి ప్రాంతంలో నిర్వహించినటువంటి అసాంఘిక కార్యకలాపాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిపి ఆదేశాలను భీమిలి పోలీసులు పట్టించుకోవడంలేదని విషయం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాకామర్రి గ్రామం లో ఈ గుల్లాట స్థావరాలపై దాడి చేసిన సంఘటనతో తేటతెల్లమైంది. రౌడీ షీటర్లపై నిఘా కరువాయే? భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్ల పై కూడా భీమిలి పోలీసుల నిఘా కరువైందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే డిసెంబర్ నెలలో మజ్జివలస బ్రాందీ షాపు దగ్గర రౌడీ షీటర్ లు గంజాయి మత్తులో కొంతమంది తలలు పగలగొట్టి, భీమిలి ప్రాంతంలో భయంకరమైన పరిస్థితులను నెలకొల్పారు. రౌడీ షీటర్ల కదలికలపై నిత్యం నిఘా ఉంచవలసిన పోలీసులు, రౌడీ షీటర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీషీటర్లకు పూర్తి స్వేచ్ఛను కలిగించినట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒకవైపు పోలీస్ బాస్ విశాఖపట్నంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికీ, ఇలా



కొంతమంది పోలీసులు అవినీతికి పాల్పడి సిపి ఆదేశాలను గాలికి వదిలేస్తున్నట్లు స్థానికంగా ఉన్న ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. రాజకీయ నాయకుల జోక్యం భీమిలి ప్రతిష్టతకు భంగం కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై భీమిలి పోలీసులు దృష్టి పెట్టకపోవడంపై రాజకీయ నాయకుల హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. ఆదివారం బహిరంగంగా జూదం ఆడటం, మద్యం సేవించిన వారిలో ప్రముఖ రాజకీయ నాయకులు కూడా ఉన్నట్లు, వాళ్లను కాపాడడం కోసం మాత్రమే కేసు దర్యాప్తు నత్తనడకన సాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా భీమిలి పోలీసులు ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, ఎటువంటి లంచాలకు తావు లేకుండా నిజాయితీతో పనిచేసి భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు శాంతి భద్రతల విషయంలో, భీమిలి ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలని భీమిలి ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు.

## 16వ శతాబ్దపు నాటి శ్రీ రాముడు విగ్రహం

- **మధురవాడ తవ్వకాల్లో బయటపడ్డ విగ్రహాన్ని పరీక్షించిన పురావస్తు శాఖ**
- **16వ శతాబ్దపు నాటి పురాతన రాతి విగ్రహం ఇది.!**
- **ఈ ప్రాంతంలో సీత దేవి, లక్ష్మణుడు,ఆంజనేయులు విగ్రహాలు ఉంటాయి..**
- **పూర్తి నివేదిక మరికొద్ది రోజుల్లో వెల్లడిస్తాం..**

**–అసిస్టెంట్ డైరెక్టర్‌ఫాల్గుణ రావు**

**మధురవాడ, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖ మధురవాడ జీవీఎంసీ 7వ వార్డు పరిదిలోని సుద్దగెడ్డ సమీపంలోనిటిడ్కో గృహాల వద్ద తవ్వకాల్లో బయటపడ్డ శ్రీరాముడి విగ్రహాన్ని పురావస్తుమరియు ప్రదర్శన శాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. ఫాల్గుణ రావుఆధ్వర్యంలో బృందం సోమవారం పరిశీలించారు.అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ రాముడు విగ్రహం పై వివరాలు వెల్లడించారు. ఈ విగ్రహం పురాతన రాతి తో చేయబడిన విగ్రహం గా గుర్తించారు.దీనిశైలి ప్రకారం 16వ శతాబ్దానికి చెందింది గా తెలిపారు.ఇటీవలే రోడ్డు విస్తరణ పనుల్లోభాగంగా సగ భాగం మాత్రమే దొరికినదని ( 33లి 33 సెంటిమెటర్లు ) మిగతా సగభాగం విగ్రహం కూడా ఇదే ప్రాంతంలో ఉండ వచ్చని చెప్పారు. శ్రీరాముడి విగ్రహంతో పాటుసీతాదేవి, లక్ష్మీణుడు, ఆంజనేయుడు విగ్రహాలు కూడా ఈ ప్రదేశంలో లభ్య మయ్యే అవకాశం ఉందని తెలియజేసారు.పూర్తి నివేదికను త్వరలో మా శాఖ కమీషనర్ కి నివేదిస్తామని చెప్పారు. కమీషనర్ కు నివేదికను అందచేసిన తరువాత పూర్తి వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలకు ఈ విషయం తెలియచేసిన తరువాత ప్రజలలో పట్టరాని ఆనందం కనిపించిందని అన్నారు. 16వ శతాబ్దపు ఆనవాళ్లు శ్రీ రాముని విగ్రహం బయటపడటం మా ప్రాంతం ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని అన్నారని ఆయన తెలిపారు. విగ్రహం మీరు జాగ్రత్తగా చూసుకోగలిగితే ఆలయం నిర్మించుకో గలిగితే నిర్మించుకోవచ్చుని లేని పక్షంలో విశాఖ మ్యూజియం లో అందచేయాలని సూచించారు. స్థానిక ప్రజలు కూడా అదే స్థలంలో శ్రీరాముడిఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని తెలిపారని అన్నారు. మిగిలిన పరిశోదనలు చేయాలంటే మాశాఖ ప్రధాన కార్యాలయం అమరావతి లో నివేదిక పరిశీలన అనంతరం నిధులు మంజూరు చేసి అనుమతులు ఇస్తే పరిశీలిస్తామని తెలిపారు. బ్లూబర్డ్-6 ఉపగ్రహం ప్రయోగం విజయవంతం అవుతుందివిశాఖపట్నం, డిసెంబర్ 23,మేజర్ న్యూస్ :ఎల్ వీఎమ్03-ఎం6 బాహుబలి రాకెట్ ద్వారా 6.5 టన్నుల బరువుతో ఉన్న బ్లూ బర్డ్- 6ఉపగ్రహం యూఎస్ కు చెందిన న్యూస్పేస్ ఇండియాతో కలిపి ఇస్రో ప్రయోగిస్తున్న అతి పెద్ద వాణిజ్య శాటిలైట్ బుధవారం 24-12-2025 ఉదయం 8.54 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ నెల్లూరు సమీపంలో శ్రీహరి కోట నుండి ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇస్రో సిద్ధమైనది ఈరోజు జ్యోతిష్య శాస్త్రంలో నవగ్రహాల సంచారం గోచారం పరిశీలన చేయగా ఇస్రో ప్రయోగం చేయబోయిన రాకెట్ విజయం సాధిస్తుంది అని పరిశోధన విజయవంతం అవుతుంది అని ప్రముఖ వాస్తు జ్యోతిష్య పండితులు విశ్వకర్మ బ్రహ్మశ్రీ లక్కోజు శివరామ తెలిపారు. జ్యోతిష్య శాస్త్రం నవగ్రహాల సంచారం పరిశీలన చేయగా గ్రహాలు అనుకూలంగా ఉండటం వలన ఈ ప్రయోగం విజయవంతం అవుతుందని ఇంతకు ముందు డిసెంబర్ 21 న శాటిలైట్ ప్రయోగం సాంకేతిక లోపాల వల్ల వాయిదా పడే అవకాశం ఉంటుందని తాను ముందుగా చెప్పినట్లే వాయిదా పడిందని ఈరోజు విజయవంతం అవుతుందని ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియ జేశారు.

## బాధితులకు భరోసాను కల్పించిన కమిషనర్





**విశాఖపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** పూర్ణ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించి బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సోమవారం అర్ధరాత్రి విశాఖపట్నం పూర్ణ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పూర్ణ మార్కెట్లో అగ్ని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, దుకాణాలు ఇంకా అక్కడక్కడ కాలుచుండడం గమనించి వెంటనే జిల్లా అగ్నిమాపక అధికారితో మాట్లాడి ఫైర్ ఇంజన్ తో మిగిలిన మంటలను ఆర్పే ఏర్పాట్లను చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను యుద్ధ ప్రాతిపాదికన తొలగించే ప్రక్రియ ప్రారంభించాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ను ఆదేశించారు. అనంతరం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన 15 దుకాణాల బాధితులను ఓదారుస్తూ వారికి భరోసాను కల్పించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అన్ని విధాల న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపడతామని బాధితులకు భరోసాను కల్పించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్య నిర్వహక ఇంజనీరు వెంకటేశ్వరరావు, జీవీఎంసీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాలలో సందడే.. సందడి..



**నెల్లిమర్ల, డిసెంబరు 23, మేజర్ న్యూస్ :** విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కందుల రేఖ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ అన్నారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే, వార్షికోత్సవ వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు సాధించొచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఐక్యూఏస్ కోఆర్డినేటర్ జయపాల్ రావు, రూపావాణి రమా గీతా దేవి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురంలో ఏసీబీ పంజా

- కనకారావు ఇంట్లో 14గంటల పాటు సోదాలు
- రూ. 18 లక్షల నగదు, 44 తులాల బంగారం లభ్యం
- ఏకకాలంలో ఐదుగురు అధికార సిబ్బంది, ఓ ప్రైవేటు వ్యక్తి ఇంట్లో సోదాలు
- ఆదాయానికి మించిన ఆస్తులు, విలువైన రికార్డులు స్వాధీనం





**భోగాపురం, డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** భోగాపురంలో ఏసీబీ పంజా మరో మారు ఉగ్రరూపం దాల్చింది. గత నెల క్రితం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఏసీబీ సోదాల్లో కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే దొంగ.. దొర.. ఎవరనేది తేల్చే క్రమంలో కీలకమైన ఆధారాల నేపథ్యంలో మంగళవారం ఒక్కసారిగా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసిన అధికార సిబ్బందితో పాటు, ప్రైవేటు వ్యక్తి ఇంట్లో కూడా సోదాలు నిర్వహించారు. ఇందులో సబ్ రిజిస్ట్రార్ రామక ృష?తో పాటు, మరో నలుగురు ఉద్యోగులను విజయనగరంలో ఉన్న వారి ఇళ్లను ఒకేసారి చుట్టుముట్టారు. ఇదిలా ఉండగా భోగాపురం తోటవీదికి చెందిన కనకారావు ఇంట్లో ఉదయం



7గంటల నుంచి ఏసీబీ అధికారులు సమగ్ర విచారణకు రంగం సిద్ధం చేశారు. ఆ వ్యక్తి ఇంట్లో సుమారు రూ. 18.10లక్షల నగదుతో పాటు 522.8 గ్రాముల (44తులాలు) బంగారం లభించినట్లు అధికార వర్గాలు తెలియపరిచాయి. అయితే రాత్రి 8:45 గంటల వరకు సోదాలు కొనసాగించారు. ఇక సంబంధిత వ్యక్తి కుటుంబీకులకు సంబంధించి బ్యాంకు లావాదేవీలను కూలంకుశంగా పరిశీలిస్తున్నారు. గత నెలలో వినియోగించిన ఫోన్ నెంబర్ ఇప్పుడు ఉపయోగించకపోవడం పై ఆయా నెంబర్ నుంచి ఫోన్ పే ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉదయం 11వరకు కార్యాలయం తీయకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారంతా బయట నిరీక్షించాల్సి వచ్చింది. అప్పటికి అరగంట తర్వాత జిల్లా కేంద్రం నుంచి వచ్చిన సంబంధిత శాఖ అధికారులు కార్యాలయాన్ని తీశారు. రిజిస్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు వారి విధులకు హాజరు కాకపోవడంపై ఏసీబీ అధికారులు మరో కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇక్కడ సోదాలు చేస్తూనే తాసిల్దార్ కార్యాలయం వద్దకు గుట్టుచప్పుడుగా రెండు మూడుసార్లు వచ్చి వెళ్లడంపై రెవిన్యూ అధికారులు, సిబ్బందిలో కొంత కలవరం ఏర్పడుతుంది.

## జాతీయ సేవా పథకం స్పెషల్ డ్రైవ్



**శృంగవరపుకోట,డిసెంబర్23 :** శృంగవరపుకోట మండలం,బొడ్డవర పంచాయతీ పరిధిలో గిరిజన గ్రామం అయిన మూల బొడ్డవర గ్రమంలో విద్యార్థి, విద్యార్థినులు చేత ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించామని దీనిలో భాగంగా గ్రామంలో శుభ్రత పరిశు భ్రత కార్యక్రమం చేయించడం జరిగిందని గ్రామంలోని ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించామని ఎన్ఎన్ఎస్ పివో డి.దాలి బాబు తెలిపారు.

## ఎల్.కోటలో ముమ్మరంగా వాహన తనిఖీలు



**లక్క వరపు కోట డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని విశాఖ అరకు ప్రధాన రహదారిపై మంగళవారం ఎల్ కోట పోలీసులు ఎస్ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనికీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వాహనందారులు గతంలో పెండింగ్‌లో ఉంచిన చలా నాలు కట్టేలా చర్యలు తీసుకున్నారు.

పాత చలానా వున్నా వాహన దారులు నుంచి వెంటనే చలానాలు కటించారు సోమవారం ఒకే రోజు 50 వేలు మంగళవారం 20 వేలు వరకు చలానాలు ప్రభుత్వం కి చెల్లించేలా చేసినట్లు ఎస్ ఐ నవీన్ పడాల్ తెలిపారు వాహన దారులు పాత చలానాలను వెంటనే చెల్లించాలి అని లేదంటే వాహనాలు సీజ్ చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి పాపారావు సిబ్బంది పాల్గొన్నారు.

## రబీలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ




**నెల్లిమర్ల, డిసెంబరు 23, మేజర్ న్యూస్ :** మండలంలో అలుగోలు రైతు సేవా కేంద్రంలో బుధవారం రబీలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వ అభ్యాసన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కె భారతి ఎరువుల వాడకం, సేంద్రీయ వ్యవసాయం, బయోపెస్టిసైడ్, భూసారం పెంపుదల, ప్రభుత్వ లక్ష్యాలు గురించి వివరించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కె లక్ష్మణరావు మొక్కజొన్న పంటలో కలుపు నివారణ, సమగ్ర పంటల సాగుకు సస్యరక్షణ, నానో యూరియా, నానో డిఎపి ఆవశ్యకతపై రైతులకు వివరించారు. గాజుల రేగ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త కె తేజేశ్వరరావు మహిళా సాధికారిత, వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం, మహిళల పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి నిర్మల, రైతులు పాల్గొన్నారు.

పది రోజుల క్రితం మరమ్మతులు కోసం తీసిన గొయ్యి!

## నేటికీ పూడ్చ లేదు?

- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? - ప్రశ్నిస్తున్న పౌరులు



**బొబ్బిలి, డిసెంబర్ 23: మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ వాటర్ పైపులు లీక్ అవుతోందని దాని రిపేర్ చేద్దామని తీసిన గొయ్యే ఇది. ఈ గొయ్యి తీసి నేటికీ వారం పైన అవుతుంది మున్సిపల్ అధికారులు దీన్ని సరి చేయరా...? ఈ పండగ సమయంలో బొబ్బిలి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వివిధ రకాల వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేయడానికి వస్తువు వెళ్తూ ఉంటారు. సామాన్య ప్రజల ఆస్తికి గాని లేదా ప్రాణానికి నష్టం జరిగితే బాధ్యత ఎవరిది అని పౌరులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**బాడంగి, డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ జి. శ్రీరాములు అధ్యక్షతన మంగళవారం పూడివలస గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల దుష్పరిణా మాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరం ఈనెల 23 నుంచి 29 వరకు పూడివలస గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో కొనసాగుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. సూర్యనారాయణ తెలిపారు. బాల్య వివాహాల వల్ల విద్య, ఆరోగ్యం, సమాజంపై కలిగే నష్టాలను వివరించి, చట్టపరమైన అంశాలను గ్రామస్తు లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, మండల విద్యాధికారి లక్ష్మణదొర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భోగి లక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొబ్బిలి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


- జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లను కలిసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, డిసెంబర్23, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డిని జాయింట్ కలెక్టర్ ఎస్. సేతుమాధవన్‌ని మంగళవారం ఎమ్మెల్యే బేబీనాయన కలిసి బొబ్బిలి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్‌ని కలిసి ధాన్యం సేకరణ గురించి మరియు ఇతర అంశాలపై చర్చించారు.

# నా మాటలు వక్రీకరించారు..

**- నా మాటల్లో స్వార్థం లేదు.. - నా లక్ష్యం పార్టీ విజయమే.. - ఆయన నా 'బావ'.. మా మధ్య అనుబంధం విడదీయలేనిది! : పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన**



**నరసన్నపేట, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** "నేను ఏం మాట్లాడినా అందులో వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవు. పార్టీ కోసం పనిచేసే ఒక నిరంతర సైనికుడిగా, జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాను" అని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన క ృష?దాస్ స్పష్టం చేశారు. టెక్కలిలో జరిగిన సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను కొందరు ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సభాపతిగా ఆ పదవికి వన్నె తెచ్చారని, క ృష?దాస్ కొనియాడారు. "సీతారాం ని నేను ఆప్యాయంగా 'బావ' అని పిలుచుకుంటాను. మా రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా అవినాభావ స్నేహ సంబంధాలు ఉన్నాయి. ఆయనంటే నాకు ఎంతో గౌరవం. అటువంటి వ్యక్తిని తక్కువ చేసే ఉద్దేశం నాకు ఎన్నడూ ఉండదు" అని తెలిపారు. టెక్కలిలో ఇటీవల ఓ సమావేశంలో తాను మాట్లాడిన మాటల వెనుక ఎవరినైనా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం లేదని, సామాజిక వర్గాలను రెచ్చగొట్టడం తన అభిమతం కాదని క ృష?దాస్ పేర్కొన్నారు. ఒకవేళ తన మాటలు ఎవరినైనా ఇబ్బంది పెట్టి ఉంటే వాటిని తప్పుగా భావించవద్దని కోరారు. "సీతారాం గారైనా, నేనైనా.. పార్టీలో ఎవరైనా అధిష్ఠానం ఆదేశాల మేరకే పనిచేస్తాం. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో గెలుపొందడానికి పార్టీ కొన్ని కీలక వ్యూహరచనలు చేస్తోంది. యువతను ప్రోత్సహించాలన్నది కూడా పార్టీ ఆలోచన కావొచ్చు. దానికి అనుగుణంగానే కొన్ని నిర?యాలు ఉంటాయి తప్ప, ఎవరినీ అణచివేయడం మా ఉద్దేశం కాదు" అని అన్నారు. టికెట్ల కేటాయింపు లేదా పదవుల మార్పు అనేది పూర్తిగా జగన్మోహనరెడ్డి పరిధిలోని అంశమని, జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కోసమే తాను మాట్లాడానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ఇటువంటి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న తన వ్యక్తిత్వం గురించి, పార్టీ పట్ల తనకున్న క్రమశిక్షణ, అంకితభావం గురించి జిల్లాలోని ప్రజలందరికీ తెలుసని క ృష?దాస్ అన్నారు. 'దాసన్న'గా పార్టీ కోసం నిరంతరం శ్రమించే సైనికుడిగా ఉండే తనపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, ఎప్పటికీ మన అంతిమ లక్ష్యం జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం గా చూడాలన్నదే కావాలని, అందుకోసం అంతా కలిసికట్టుగానే ఉండాలని, అపోహలకి, వివాదాలకు తావు లేదని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తనపై మరోసారి కుట్ర జరుగుతోంది

**- పదవి వద్దన్నా-పార్టీ లో కొనసాగుతా - మాజీ ఎమ్మెల్యే సీనియర్ దేశం నాయకుడు కలమట వెల్లడి**

**- నియోజకవర్గం పార్టీ అభివృద్ధి కృషి చేస్తా**



**కొత్తూరు, డిశంబర్ 23, మేజర్‌న్యూస్:** జిల్లా పార్టీ అధ్యక్ష పదవి వద్దన్నాని, పార్టీ ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని మాజీ శాసన సభ్యులు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు కలమట వెంకట రమణ స్పష్టం చేశారు. మాతల ఆయన క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన ఈ విధంగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను వద్దు అనుకోని వదిలేసింది పార్టీ అధ్యక్ష పదవి మాత్రమేనని, తెలుగుదేశం పార్టీ, రాజకీయాలు కాదని అన్నారు. ఇటీవల మీడియా వచ్చిన వార్తలలో ఎటువంటి వాస్తవం లేదని కలమట అన్నారు. గత ఎన్నికల సమయంలో జరిగిన కుట్ర లా మరోకుట్ర తనపై చేస్తున్నారా అన్న అనుమానం ఆయన వ్యక్తంచేశారు.పాతపట్నం నియోజకవర్గంలో గత అరవై ఏళ్ల గా కలమట కుటుంబానికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని,ప్రజల కష్ట సుఖాల్లో మేము అలాగే మా కష్ట సుఖాల్లో వాళ్ళు నిరంతరం ఒక మంచి అవినాభావ సంభంధం తో ముందుకు సాగుతున్నామని అన్నారు.గత ఎన్నికల్లో కొన్ని అనివార్యకారణాల వలన టిక్కెట్ విషయం లో ఇబ్బందులు ఎదుర్కొ న్నామని,పార్టీ నిరయానికి కట్టుబడి పనిచేస్తామని కలమట స్పష్టం చేశారు. భవిష్యత్తు లో పార్టీ అభివృద్ధి కి మరింత క ృషి చేస్తామని, ఎప్పటి వలే మా స్థానం సాధించేందుకు మా ఆలోచనలు మాకు ఉన్నాయని అన్నారు. గత వైసీపీ హయాంలో వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక చర్యలను పాతపట్నం నియోజకవర్గం లో ఎదుర్కొని, కేసులు పెట్టినా ఎదురొడ్డి పోరాడి పార్టీ అభివృద్ధి దిశలో నిలబెట్టామని అన్నారు. పాతపట్నం నియోజకవర్గం లో గతం లో మాదిరిగా అందుబాటు లోనికి ఉండేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. నేను ఇటీవల జిల్లా అధ్యక్ష పదవి వద్దు అనుకొని పార్టీ అధిష్ఠానం ద ృష్టి లో పెట్టి జిల్లా అధ్యక్ష పదవి విడిచి పెట్టడం జరిగిందని పార్టీ ని కానీ, రాజకీయాలకు కాదని, మరో సారి తెలుసుకోవాల్సిన వాళ్లు తెలుసు కోవాలని మరోసారి గుర్తు చేశారు.

# లుకలాంకు ఆర్టీసీ బస్సు..

**- ప్రజలకు మెరుగైన రవాణా కూటమి లక్ష్యం**

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట మండలం ,లుకలాం వద్ద జెండా ఊపి ఆర్టీసీ బస్సును ప్రారంభించారు.ఈ సందరాేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , ఆర్టీసీ డి.యమ్ , సర్పంచ్లు,ఎంపీటీసీ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**ఆమదాలవలస, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం సైలాడలో నిర్మాణ దశలో ఉన్న గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో రామ్మోహన్ మంగళవారం పరిశీలించారు. సచివాలయ నిర్మాణ పనులు అసంపూర్తి కావడంతో నిర్మాణ పనులను పరిశీలించారు. సచివాలయ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన నివేదికలను ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల కోసం సచివాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పరిశీలనలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# రథసప్తమి వేడుకల ఏర్పాట్లుపై 26న సమావేశం

**- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, డిశంబరు 23, మేజర్‌న్యూస్:** రథసప్తమి వేడుకల ఏర్పాట్లు పై సూచనలు సలహాలు స్వీకరణ పై ఈ నెల 26వ తేదీన సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం తెలిపారు. తే 25.01.2026 రథసప్తమి పండగను రాష్ట్ర పండగగా జరుపుకొనుటకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం రథసప్తమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సవ్యంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించుటకు సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు.ఇఈసమావేశానికి ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, ఆలయ సంప్రదాయాలను అవగాహన కలిగిన పెద్దలు, రథసప్తమి ఉత్సవాల నిర్వహణలో అనుభవం కలిగిన వ్యక్తులు, సత్సంగ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజల సౌకర్యాలపై సూచనలు ఇవ్వదలచిన భక్తులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, ఆటో / టాక్సీ / బస్సు ఆపరేటర్ల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు), ఆలయ సేవా సంఘాల ప్రతినిధులు, కార్యనిర్వాహక అధికారి, ప్రధాన అర్చకులు / దేవస్థాన సిబ్బంది, అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, ఆర్టీసీ, అగ్నిమాపక, పౌర సరఫరాలు, ఆర్ & , పంచాయతీ రాజ్, మునిసిపల్, ఆహార భద్రత, టూరిజం శాఖల అధికారులు పాల్గొనవలసినదిగా కోరారు.ఈ సమావేశం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తే.26.12.2025 దిన ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మెలియాపుట్టిలో ర్యాలీ



**మెలియాపుట్టి, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. "జీవితం చాలా విలువైనది డ్రగ్స్ బారిన పడకండి అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, పోలీస్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా మంగళవారం మెలియాపుట్టి మండలంలోని చాపర నుండి మెలియాపుట్టి వరకు భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సలాన పాల్గొని మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని మరియు సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో యువత, విద్యార్థులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూ, ప్రజలు ఎక్కడైనా డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ .పి. రమేష్ బాబు,మండల టిడిపి అధ్యక్షులు సంబాల వెంకటరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, ఏరుసు శ్రీనివాస్ రెడ్డి, మజ్జి పోలినాయుడు, ఏ శ్రీనివాస్, నాయకులు ,అధికారులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ దారులకు అండగా బార్క్ సాంకేతిక పరిజ్ఞానం

### గీతం ఆగ్రీటెక్ సదస్సులో బార్క్‌శాస్త్రవేత్తల వెల్లడి

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అణు పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) కీలక పాత్ర పోషిస్తోందని, గామా రేడియేషన్ ఆధారంగా మ్యూటేషన్ ద్వారా అధిక దిగుబడి ఇచ్చే పంట రకాల్ని అభివృద్ధి చేసిందని, ఇప్పటివరకు 10 రకాల పంటలకు చెందిన 55కుపైగా వ్యవసాయ వెరైటీలను దేశవ్యాప్తంగా వాణిజ్య సాగుకు విడుదల చేసామని బార్క్ శాస్త్రవేత్తలు వెల్లడిరచారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ఆగ్రీ లీడర్స్ కెపాసిటి సమ్మిట్‌లో బార్క్ అణు వ్యవసాయం మరియు బయోటెక్నాలజి విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు ఎస్.టి.కడమ్ మరియు స్వప్నోనిల్ బెనర్జీ వెల్లడిరచారు. రైతులను ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో శక్తివంతం చేయడానికి ఈ సదస్సును గీతం టెక్నాలజి ఎనేబ్లింగ్ సెంటర్ (జి-టెక్) నిర్వహించింది. పంటల్లో జన్యు వైవిద్యాన్ని సృష్టించేందుకు బార్క్ గామా కిరణాలు మరియు న్యూట్రాన్ ఇరేడియేషన్ వంటి రేడియేషన్ పద్దతులను ఉపయోగిస్తోందని శాస్త్రవేత్తలు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా అధిక దిగుబడి, వ్యాధి నిరోధకత, నీటి ఒత్తిడి మెరుగైన పోషక విలువలు వంటి కావలసిన లక్షణాలను ఎంపిక చేయడం సాధ్యమవుతుందని వారు తెలిపారు. ట్రాబే వెరైటీలుగా పిలిచే బార్క్ వ్యవసాయ పరిజ్ఞానం ద్వారా దేశంలో వ్యవసాయ ఉత్పాదకత పెరగడంలో జాతీయ ఆహార భద్రతను బలోపేతం చేయడంలో గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. గీతం టెక్నాలజి ఎనేబ్లింగ్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ బార్క్ సహకారంతో గీతంలో బార్క్ ఆకృతి కేంద్రాన్ని సాంకేతికతల ప్రదర్శన, వ్యాప్తి ప్రదర్శనాత్మక శిక్షణ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బార్క్ అభివృద్ధి




చేసిన వ్యవసాయ సాంకేతికతలన నేరుగా రైతులకు చేరవేయడమే ఈ కేంద్రం లక్ష్యమని ఆయన చెప్పారు. మాజీ ఐఎఎస్ అధికారి,మార్కెటింగ్ మరియు ట్రైబుల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్. టి. బాబురావు నాయుడు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతల వినియోగం ద్వారా వ్యవసాయంలో నీటి కొరత, కార్మికుల లేమి, మట్టి నాణ్యత తగ్గుదల వంటి ప్రధాన సమస్యలను ఎదుర్కొని రైతులు పంట దిగుబడులను పెంచుకోవచ్చునని అన్నారు. ఆరోగ్యకరమైన నేల స్థిరమైన వ్యవసాయానికి పునాది అని,దీని వల్ల మెరుగైన నాణ్యత గల ఉత్పత్తి సాధ్యమవుతుందని మరియు పురుగుమందులపై ఆధారపడటం తగ్గుతుందని ఆయన తెలిపారు. లఘు ఉద్యోగ్ భారతి అఖిల భారత వర్కింగ్ కమిటి సభ్యుడు కృష్ణ బాలాజీ స్థిరమైన వ్యవసాయ పద్దతులు ప్రాధాన్యతను వివరించగా, కార్నోమెంట్ సహ స్థాపకుడు పి.వెంకట్ పునరుత్పాధక, వనరులను ఆదా చేసి వ్యవసాయ పద్దతుల ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడుతుందని, వనరుల వినియోగం తగ్గుతుందని వివరించారు. గీతం సెంటర్ ఫర్ ఆటానమస్ సిస్టమ్ డైరక్టర్ డా.భరణి చంద్ర కుమార్ డ్రోన్ సాంకేతికతలు రైతులకు ఎలా ఉపయోగపడుతున్నాయో వివరించారు.

# త్రాగునీటి సమస్య పరిష్కరిచండి



**సాగర్ నగర్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో.జనసేన పార్టీ అధ్యక్షుడుమరియు నియోజకవర్గంగ బూతు ఇంచార్జ్ శ్రీ శాఖరి శ్రీనివాసరావు మంగళవారం ముసలయ్యపాలెం మరియు భువనేశ్వర్ కాలనీ పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఎక్కువ ఉందని ఆ ప్రాంత స్థానికులు వాపోయారు సాయంత్రం అయ్యేసరికి వీధిలైట్లు వెలగడం లేదని దోమల ప్రభావం ఎక్కువ ఉందనినెలకు ఒకసారైనా దోమల ముందు కొడితే బాగుంటుందని స్థానికులు అన్నారు ఎక్కువగా జ్వరాలు రావడంతో ఈ సమస్య ఎక్కువ అవుతుందని ఆయన తెలిపారు వెంటనే ఆయన స్పందించి ఈ విషయం ఎమ్మెల్యే గారికి ఇదివరకే తెలియజేశానని మరల తెలియజేస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామని సమస్యలు లేకుండా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు నీటి సరఫరా ఎనిమిదవ వార్డ్ఇంచార్జ్ భాస్కరరావు .సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక ప్రగతితో యువత నూతన అవకాశాలు

### గీతం ఛేంజ్ మేకర్స్ కార్యక్రమంలో కాగ్నిజెంట్ మాజీ ఛైర్మన్

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అర్ధం చేసుకుని తదనుగుణంగా యువత తమ కెరీర్‌ను మలచుకోవాలని తద్వారా నూతన అవకాశాలను చేజిక్కించుకోవచ్చునని ప్రముఖ ఐటి సంస్థ కాగ్నిజెంట్ మాజీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ రామ్‌కుమార్ రామమూర్తి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ఛేంజ్ మేకర్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్ వంటివి ప్రస్తుత డిజిటెల్ యుగంలో కొత్త ఐటి ఆధారిత సంస్థల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తూనే, నైపుణ్యం గల యువతకు విస్తృత కెరీర్ మార్గాలను సృష్టిస్తున్నాయని ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పాటైన పలు ప్రపంచ శ్రేణి కంపెనీల మార్కెట్ విలువ కొన్ని దేశాల జిడిపి తో సమానంగా ఉండటం గమనిస్తే అవకాశాలు ఎంత స్థాయిలో వృద్ధి చెందుతున్నాయో అర్ధం అవుతుందన్నారు. కోవిడ్ సమయంలో వైద్య రంగంతో పాటు సాంకేతిక రంగం కొత్త పుంతలు కొక్కిందని భారతదేశానికి పలు నూతన అవకాశాలను సృష్టించిందవి ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో 20 శాతం నూతన టెక్నాలజీల ఆవిర్భావానికి భారతదేశం కేంద్రాంగా మారిందన్నారు. ప్రపంచంలో ఏ దేశం ఆకర్షించనంతగా భారతదేశంలోకి పలు బహుళ జాతి కంపెనీలు తమ గ్లోబల్ కెపాసిటి సెంటర్ (జిసిసి) లను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రస్తుత డిజిటెల్ టెక్నాలజీలను అర్ధం చేసుకుంటూ యువతరం అవకాశాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రభావం అన్ని రంగాలపైన ఉందని, యువత తాము ఎంచుకున్న కోర్సులతో పాటు ఇతర శాస్త్రాలలో వస్తున్న మార్పులను సహితం అర్ధం చేసుకుంటూ ఎదగాలని సూచించారు. నూతన



విద్యావిధానంలో భాగంగా విశ్వవిద్యాలయాలలో చేరే యువతకు మేజర్, మైనర్ సబ్జెక్టులుగా వివిధ అంశాలను అధ్యయనం చేసే అరుదైన అవకాశం లభిస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా సన్మానించారు. కార్యక్రమంలో గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం టెక్నాలజి అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

### ఏ యూ మహిళల, పురుషుల బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక

### హెడ్ ఆచార్య ఏ పల్లవి వెల్లడి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్సిటి మహిళల, పురుషుల బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్బంగా ఏ యూ డిపార్ట్మెంట్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ ఏ పల్లవి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. మహిళల ఇంటర్ యూనివర్శిటీ సౌత్ ఇండియా బాస్కెట్ బాల్ పోటీలు డిసెంబర్ 29 నుంచి 31 వరకు బెంగళూరు క్రైస్ట్ విశ్వవిద్యాలయంలో జరుగు తయాన్నారు. పురుషులు బాస్కెట్ బాల్ పోటీలు చెన్నాయ్ ఎస్ ఆర్ ఏం యూనివర్సిటీ లో ఈ నెల 24 నుంచి 28 వరకు జరుగు తాయని తెలిపారు. 22 న చెన్నాయ్ పురుషులు జట్టు వెళ్లి నట్టు తెలిపారు. ఏ యూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ్ మోహన్, కోచ్ రామచందర్,క్రీ డాకారులు పాల్గున్నారు.

### విద్యార్థులు అనైతిక చర్యలకుపాలడితే కఠిన చర్యలు

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వదాలయం పటిష్టంగా పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రాలను పరీక్షణ చేయడం, ఆకస్మిక తనిఖీలుచేస్తూ పరీక్షల నిర్వహన పరిశీలించే ప్రక్రియను నిరంతరం నిరహిస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా



మంగళవారం దూరవిద్య డిగ్రీ పరీక్షలు జరగతన్న డాక్టర్ వి.ఎస్ కృష్ణ కళాశాలను ఏయూరెక్టార్ ఆచార్య పి.కింగ్, దూరవిద్య కేంద్రం సంచాలకలు ఆచార్య డి. ఏ నాయడు సందర్శించి, పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు పరీక్షలుజరగతన్నవిధానం ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భగా మాల్ ప్రాక్టీస్కకు పాల్పడుతున్న ఇద్దరిని గర్తించి తగిన చర్యలుతీసుకోవాలని పరీక్ష కేంద్రం సూపరిండెంట్కు ఆదేశించారు. పరీక్షలలో అనైతిక చర్యకు పాల్పవద్దని విద్యార్థుల కు సూచించారు. ఎవరైనా ఇటు వంటి అనైతిక చర్చకు పాలడితే కఠిన చర్య లు తీసుకంటామని సష్టం చేశారు పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# హెడ్ క్వార్టర్ కు హార్బర్ ఏసీపీ ను అటాచ్..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో వివాదాస్పద పోలీసు అధికారిగా మీరు తెచ్చుకున్న హార్బర్ ఎసిపి పై ఎట్టకేలకు చర్యలు తీసుకోవడం జరిగినట్లు తెలుస్తోంది..?కిందిస్థాయి అధికారులను, పోలీసు సిబ్బందిను తరచూ వేధింపులకు గురి చేస్తూ వస్తున్నారనే ఆరోపణలువచ్చిన నేపథ్యంలోఆ ఏసిపి పై ఈ చర్యలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారినట్లు పోలీసులు గోడలే విమర్శలు గుప్పించాయి.తాజాగా మంగళవారంఏకంగా మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్ కు అతనిని అటాచ్ చేయడంతో పోలీసు వర్గాల్లో గుబులు రేపింది..!అధికారివ్యవహార శైలిపై సిపి ఇటీవల ఎంక్వయిరీ వేసినట్లు భోగట్టా.విచారణ ఆనందం నివేదిక అందజేయాలని సదరు ఎంక్వయిరీ అధికారిని ఆదేశించడం కూడా జరిగింది.వన్ టౌన్,హార్బర్,మల్కాపురం,న్యూపోర్టు తో హార్బర్ సబ్ డివిజన్ కి ఎసి పి గా వ్యవహరిస్తున్న అధికారితోనే సమస్యలు వచ్చిపడుతున్నాయనే ప్రచారం జరగడంతో సిపి దీనిపై స్పందించినట్లు తెలుస్తుంది.ఆ అధికారి వల్లహార్బర్ సబ్ డివిజన్ లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.ప్రస్తుతం హార్బర్లో ఉన్న స్టేషన్ సిబ్బంది ఏసిపి తో ఇబ్బందులు పడుతున్నారని పోలీసులే బాహాటంగా మాట్లాడుకోవడం జరిగింది.గతంలో చేసిన వన్ టౌన్ సీఐ గా పనిచేసిన అధికారికి అక్కడ ఏసీపీ కి పడకపోవడం తో రచ్చ రచ్చ తో సీపీ వద్ద పంచాయతీ కూడా వెళ్ళింది.లావాదేవీలు విషయంలో ఇబ్బందులు గురి చేస్తున్నట్లు గతంలో పని చేసిన సీఐ సీపీ కి పిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.ఇప్పటికే అనేకసార్లు సదరు ఎసిపికి సీపీ వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగినట్లు సమాచారం.తాజాగా మొన్న కనకమహాలక్ష్మి అమ్మవారి భద్రత విషయంలో సరిగ్గా లేకపోవడంతో ఛార్జ్ మెమో లు అందజేసినట్లు భోగట్టా.ఇప్పటికే ఈఏసిపి పై అనేకమంది పిర్యాదులు చేసినట్లు తెలుస్తుంది.ఎన్నిసార్లు సీపీ చెప్పిన వినకుండా తనకు నచ్చినట్టుగా వ్యవహరిస్తున్న ఆ అధికారిపై సర్వత్ర విమర్శలు వచ్చాయి. ప్రస్తుతంనగరంలోని ఆ ఏసీపీ, సీఐల మధ్య వాగ్వివాదంనడుస్తుంది.అతనే షాడో సీపీ లా వ్యవహరించి సిబ్బందిని భయపెట్టి, బెదిరిస్తున్నారంటూ అతనిపై మొదటినుండీ ఆరోపణలు ఉన్నట్లు కమిషనరేట్ గోడలే చెబుతున్నాయి.మొన్నటికి మొన్న ఒక సీఐ తో వాగ్వివాదం పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.బెదిరింపులకు బెదరబోమన్న ఆ సీఐ పై కక్ష సాధింపు చర్యకు పాల్పడినట్లు సమాచారం.సదరు ఏసిపి తమ సిబ్బందిని అనధికారికంగా వినియోగించుకుంటున్నారని తిరిగి స్టేషన్ కు పంపమంటే తమపై రుబాబు చేస్తూ బెదిరిస్తున్నారని సీఐ ఆవేదన వ్యక్తం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ప్రతి విషయం ఈ సబ్ డివిజన్ సిబ్బంది ఈ అధికారి తో ఇబ్బందులు ఎదురుకుంటున్నప్పుడకి సిపి దృష్టికి తీసుకువెళ్లలేము కదా అని అంటున్నారు.అయితే మొత్తానికి ఈ పంచాయతీ సిపి వద్దకు చేరింది.ఆ ఏసీపీ పేరెత్తితే బెంబేలెత్తిపోతున్న సిబ్బంది కూడా సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.తన దారికి రానివారిని తనదైన శైలిలో దారికి తెచ్చుకుంటున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి.ఈ నేపథ్యంలో హార్బర్ ఏసీపీని మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.




## సిఎస్ఆర్ నిధుల చెక్కులను జిల్లా కలెక్టరుకు అందజేసిన సింహాద్రి ఎన్టిపిసి



**పరవాడ, డిశంబరు 23, మేజర్‌న్యూస్:** ఎన్టిపిసి సింహాద్రి తన సిఎస్ఆర్-సిడి చొరవ కింద మంజూరు చేసిన రూ.1,21,50,000/- మరియు రూ.50 లక్షలు చెక్కులను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కు అందజేసారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరును ఎన్టిపిసి ప్రతినిధులు కలిసి చెక్కులను అందజేసారు. అనకాపల్లి జిల్లాలోని 6 పిహెచ్సిలు మరియ 3 యుపిహెచ్సిలను సమకూర్చుకోవడానికి మరియు అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ యూనిట్కు కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు క్రిటికల్ కేర్ యూనిట్కు రోడ్డు నిర్మాణం కోసం ఎన్టిపిసి సింహాద్రి తన సిఎస్ఆర్-సిడి చొరవ కింద రూ.1,21,50,000/- ఆర్థిక సహాయం మంజూరు చేసింది. డిసెంబర్ 25 మొదటి వారంలో ఇప్పటికే రూ.72.50 లక్షల మొదటి విడత మొత్తాన్ని విడుదల చేశారు మరియు మొదటి విడత మొత్తాన్ని వినియోగించుకుని డిమాండ్ ఆధారంగా బ్యాలెన్స్ విడుదల చేయనున్నారు.మరియు పోలీస్ శాఖకు మద్దతుగా కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం కోసం ఎన్టిపిసి సింహాద్రి తన సిఎస్ఆర్-సిడి చొరవ కింద రూ.50.00 లక్షలను మంజూరు చేసింది. నిర్మాణ కార్యకలాపాలను ప్రారంభించడానికి ఇప్పటికే విడుదల చేసిన మొదటి విడత రూ.25.00 లక్షలు మరియు బ్యాలెన్స్ మొత్తాన్ని డిమాండ్ అందిన తర్వాత ఎన్టిపిసి మొదటి విడత సిఎస్ఆర్ నిధుల వినియోగంతో విడుదల చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి ప్రతినిధులు ఎజిఎమ్(హెచ్ ఆర్) బి.బి.పాత్ర, సిఎస్ఆర్ సెక్షను ఉద్యోగులు కె.ప్రకాశరావు, శివం ప్రతాప్ సింగ్, డిజిఎం(ఎన్ సి) తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.


## రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో ప్రతిష్ట నిఘా

**- మందుబాబులను అదుపులోకి తీసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ**



**నర్సీపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్.సి.ఐ రేవతమ్మ ,నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి గబ్బాడ, రావణపల్లి, యేటిగవిరమ్మపేట మరియు సాధుపాకల గ్రామాల పరిధిలో డ్రోన్ ద్వారా నిఘా నిర్వహించడం జరిగింది. ఈ డ్రోన్ నిఘా సమయంలో సాధుపాకల గ్రామ పరిసర ప్రాంతాలలో ఓపెన్ డ్రింకింగ్‌లో పాల్గొన్న ఆరు మందిని గుర్తించి పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మాట్లాడుతూ ప్రజలకు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, డ్రోన్ సహాయంతో నిఘా కొనసాగించి, అటువంటి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ కోరారు .

# 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**నర్సీపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమక్షంలో ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో 2026 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. - జీవ వైవిధ్యం-ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో క్యాలెండర్ రూపొందించిన అసెంబ్లీ సెక్రటేరియట్ తయారు చేయించిన క్యాలెండర్ పరిశీలించారు. ఏపీలోని ప్రకృతి సంపద, కళలు, సంప్రదాయాలు, ఆధునిక సాంకేతికతలకు అద్దం పట్టేలా కొత్త సంవత్సరం క్యాలెండర్ రూపొందించిన అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించిన డైరీను ప్రశంసించారు. ఏపీలో ఉన్న వివిధ వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించేలా నూతన సంవత్సర క్యాలెండర్ రూపకల్పన చేసిన వరిని అభినందించారు. సాంప్రదాయ కలంకారీ కళాశైలిలో క్యాలెండర్లోని చిత్రాలు వచ్చేలా డిజైన్ చేయించిన శాసన సచివాలయం. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య వారసత్వాన్ని, సీఎం ఆలోచనలను చాటిచెప్పేలా 2026 క్యాలెండర్ 2026 సంవత్సరానికి చెందిన క్యాలెండర్ ను చక్కగా డిజైన్ చేశారన్న సీఎం చంద్రబాబు ఉద్యోగులను అభినందించారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని పశంసించిన ముఖ్యమంత్రి - క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# గోర్జు ఆక్రమణ వాస్తవం

**- కొండుపాలెంలో లే అవుట్ ఆక్రమణలు పరిశీలించిన రెవెన్యూ సిబ్బంది - సర్వే చేసి మార్కింగు, ఫ్లెగ్గులు ఏర్పాటు - స్వతంత్రంగా తొలగింపునకు రెండు రోజులు గడువు - లేనిపక్షంలో రెవెన్యూ, పోలీసుల సమక్షంలో తొలగిస్తాం : తహశీల్దార్ ఆనందరావు**





అనకాపల్లి, డిసెంబర్ 23, మేజర్ న్యూస్: మండలంలోని కొండుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతుల రహదారి గోర్జు ఆక్రమణలపై సోమవారం జిల్లా కలెక్టరుకు పీజీఆర్ఎస్ లో చేసిన ఫిర్యాదు ఆధారంగా నేటి దినపత్రిక 'సూర్య'లో మంగళవారం 'కొండుపాలెంలో రియాల్టర్ బరితెగింపు' శీర్షికన ప్రచురితమైన కథనానికి మండల రెవెన్యూశాఖ అధికారులు స్పందించారు.

సూర్య ఎఫెక్ట్

తహశీల్దార్ జి.ఆనందరావు ఆదేశాల మేరకు గ్రామ వీఆర్వో దుర్గారావు, సచివాలయ సర్వేయర్ శ్రీనివాస్ సంయుక్తంగా ఫిర్యాదుదారుల సమక్షంలో సదరు లే అవుట్ లోని గోర్జు ఆక్రమణ పై సర్వే నిర్వహించి 0.56 సెంట్లు ఆక్రమణ జరిగిందని నిర్ధారించారు. అనంతరం గోర్జు ఆక్రమిత ప్రాంతాల్లో ఫ్లెగ్గులు ఏర్పాటు చేసి లే అవుట్ నిర్వాహకుడు స్వతంత్రంగా నిర్మూలిస్తామని చెప్పడంతో రెండు రోజులు గడువు ఇచ్చామని లేని పక్షంలో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో యంత్రాల సహాయంతో తొలగిస్తామని ఈ సందర్భంగా తహశీల్దార్ ఆనందరావు సూర్య దినపత్రిక ప్రతినిధికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాధిదారులు, గ్రామ రైతులు గనిరెడ్డి అప్పారావు, సాలాపు పైడిరాజు, వానపల్లి నూకరాజు, సాలాపు నూకాలయ్య, కంపర రాము, సాలాపు రామానాయుడు, కొప్పాక గణపతి, బొండా అప్పారావు, బొండా రాము, బొండా తాతబ్బాయి, సాలాపు శ్రీను, కొప్పాక సోమునాయుడు, ఏడాకుల శ్రీను, కొప్పాక రామునాయుడు, కొప్పాక వరాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు

**నర్సీపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** మంగళవారం మధ్యాహన్నం 12:00 గం.లకు నర్సీపట్నం డిగ్రీ కాలేజీ వద్ద గంజాయి రవాణా పై నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్‌కు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు నర్సిపట్నం టౌన్ ఎస్సై రమేష్, సిబ్బంది సహాయంతో చిత్తూరు జిల్లాకు చెందిన షేక్ ఆబిద్ మరియు షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ అను వారులు సీలేరు నుండి చిత్తూరుకు గంజాయని తరలిస్తూ ఉండగా పట్టుకున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారి వద్ద నుండి 6.4 కేజిల గంజాయిని, రెండు స్మార్ట్ ఫోన్ లను సీజ్ చేసి, వారిని రిమాండ్ తరలించామని తెలిపారు.



## చీరకు నిప్పు అంటుకుని గాయపడిన వృద్ధురాలు మృతి

**రావికమతం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** చీరకు నిప్పు అంటుకొని గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలో మేడివాడ పంచాయతీ శివారు అప్పలమ్మపాలెం గ్రామానికి చెందిన పాచిల నూకాలమ్మ 60 సోమవారం సాయంత్రం చలి కాగుతుండగా ఆమె చీరకు నిప్పంటుకొని గాయపడిన విషయం తెలిసిందే. ఏమనుకుంటా స్థానిక పిహెచ్సిలో ప్రాథమిక చికిత్స అనంతరం ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్ తరలించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కేజీహెచ్ లో పోస్టుమార్టం అనంతరం మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని అప్పలమ్మ పాలెం తీసుకొచ్చారు




## అటవీ ఉత్పత్తులకు అడ్వాన్స్ టెండర్లు : పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట డిసెంబర్ 23మేజర్ న్యూస్ :** గిరిజనుల నుంచి గిరిజన సహకార సంస్థ చేత సేకరించబడే అటవీ ఉత్పత్తులు కొండ చీపుర్లు, పసుపుకొమ్ములు, కుంకుడు కాయలు, చింతపండు వంటి వాటికి అడ్వాన్స్ టెండరింగ్ నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవార్మం స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ప్రతి 15 రోజులకు ఒకసారి అడ్వాన్స్ టెండరింగ్ నిర్వహిస్తామని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన వ్యాపారులు ఈ అడ్వాన్స్ టెండరింగ్ లో పాల్గొని వారికి కావలసిన అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు.

## ఎదురెదురు వాహనాలు ఢీ... ఒకరు మృతి

ఇంకొకరు పరిస్థితి విషమం రిమ్స్‌కు తరలింపు : ఎస్ఐ అమ్మన్న రావు






**సీతంపేట, డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** ఎదురెదురుగా టూ వీలర్ వాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇంకొకరు పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించినట్టు స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు తెలిపారు. ఇప్పగూడ పీపీ ఈ తమానుగూడకు చెందిన పెద్దింటి సోమేసు(53) ఇంకొక వ్యక్తి (ఎక్సెల్వా హనం) కొత్తూరు నుండి సీతంపేట వస్తుండగా సీతం పేట నుండి కొత్తూరు వైపు వెళ్తుండగా వేంపల గూడ బ్రిడ్జి దరి ఎదురెదురుగా ఢీ కొనడంతో సోమేసు అక్కడక్కడే ప్రాణాలు వదిలాడని, కొత్తూరు వెళ్తున్న వ్యక్తిని శ్రీకాకుళం తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. సోమేసు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పాలకొండ ఆసుపత్రికి తరలించామని, కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అమ్మన్న రావు తెలిపారు.

## రైతులను సత్కరించిన డాక్టర్ తెర్లి జగన్మోహనరావు

– శాలువలు కప్పి సన్మానించిన డాక్టర్ జగన్మోహనరావు



**గరుగుబిల్లి, డిసెంబర్23, మేజర్ న్యూస్ :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పిఆర్ఎన్ వలస గ్రామానికి చెందిన రైతులతో పాటు, కౌలు రైతులను జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మో హనరావు మంగళవారం శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.పి ఆర్. ఎన్ వలస గ్రామంలో రైతులను సత్కరించిన అనంతరం డాక్టర్ తెర్లి జగన్మోహనరావు రైతులతో మమే కమై ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ మనకు జీవనాధారమైన ఆహారం రైతు కష్టపడి వ్యవసాయం చేస్తూ మనకు అందిస్తున్నారన్నారు.రైతే దేశానికి వెన్నుముక అని కొనియా డుతూ రైతులను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.సమాజా నికి చేసిన కృషికి బాధ్యత వహించే రైతులందరినీ గౌరవించడం,ప్రశంసిం చడం కోసం ప్రతీ సంవత్సరం డిసెం బర్ 23వ తేదీన జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.సాధ్యమైనంత వరకు సేంద్రీయ ఎరువులతో పంట లు పండించడం వలన మానవాళి ఆరోగ్యానికి ఎంతో దోహదపడిన వారౌతారని ప్రతీ ఒక్కరూ వ్యవసా యం ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు.తానూ కూడా వ్యవ సాయ కుటుంబం నుండే వచ్చానని ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహన రావు తెలిపారు.అనంతరం వారికి పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ జయగౌడ్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు ఒక్క దగ్గర ఆగదు... మరింత మందికి ఆదర్శంగా నిలుస్తోంది

**– ప్రతీ పనికి ముందస్తు ప్రణాళికలు అవసరం – సమన్వయంతో ముందుకు సాగితే ఫలితాలు తథ్యం**

**– జిల్లాలో మత్స్యశాఖ ద్వారా ఆదాయం పెరగాలి ఈ–ఆఫీస్ ద్వారా ఫైల్స్ రన్నింగ్‌లో నైపుణ్యం చూపిన డీసీఓకి అభినందనలు**

**– జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ**



**పార్వతీపురం, డిసెంబర్ 23 : మేజర్ న్యూస్ :** మార్పు ఒక్క దగ్గర ఆగదని... మరింత మందికి ఆదర్శంగా నిలుస్తోందని, సమన్వయంతో ముందుకువెళ్తే ఫలితాలు తథ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. సుపరిపాలన వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్ షాపు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యం పెద్దది అయినప్పుడు దానికి తగ్గ ప్రణాళిక కూడా పక్కాగా ఉండాలని, అపుడే అభివృద్ధి సామాన్యుడి దరికి చేరుతుందని అన్నారు. ఇందుకు ముందస్తు ప్రణాళికలు చాలా కీలకమని, అలాగే మండల ప్రత్యేక అధికారి, గ్రామస్థాయి సిబ్బందితో సమన్వయం తప్పకుండా ఉండాలని పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన వ్యవసాయ, ఉద్యానవన, అటవీ, మత్స్య, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమల శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల పనితీరుపై సమీక్షించారు. గ్రేడింగ్ పెంచేందుకు మండల అభివృద్ధి అధికారులు కావలసిన ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. జిల్లాలో 15 మండలాలకు గాను 14 మండలాలు ఏ – గ్రేడ్ లో ఉన్నాయని, పాచిపెంట మండలం బి–గ్రేడులో ఉందని, అది కూడా ముందంజలో ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. రాష్ట్ర స్థాయి గ్రేడింగ్ లో జిల్లా ముందంజలో ఉందని, ఇందుకు అధికారుల కృషే ప్రధాన కారణమని ఆనందం వ్యక్తం చేశారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని జిల్లా ఉద్యాన అధికారి కలెక్టర్ కు వివరిస్తూ, జిపిఎ 80 శాతం ప్రగతి సాధించిందని తెలిపారు. 2024-25 సం.లో జిల్లాలోని 272 రైతు సేవా కేంద్రాల ద్వారా రూ.3,143 కోట్ల విలువ గల ధాన్యాన్ని సేకరించగా, 2025–26లో రూ.3, 730 కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందని అన్నారు.ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ వివరిస్తూ, వ్యవసాయ పంటల కన్నా ఉద్యాన పంటల ద్వారా మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామ స్థాయిలో లక్ష్యాలను, సంబంధిత అధికారులకు, సిబ్బందికి తెలిసేలా ఉద్యాన పంటలకు సంబంధించిన వివరాలతో వాట్సాప్ గ్రూపులో చేయడమే కాకుండా వీడియోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఉద్యాన పంటలకు సంబందించి అనువైన స్థలాన్ని గుర్తించి అక్కడి గ్రామ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యాన అధికారికి కలెక్టర్ సూచించారు. సమస్య ఉంటే వెంటనే తమకి తెలియజేస్తే పరిస్కారం చూపించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్కెట్లో అధిక ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కల్పించాలని, తక్కువ ఆదాయం వచ్చే అరటి పంటలు వేయడం వలన రైతులు అధిక ఆదాయాన్ని నష్టపోతున్న విషయాన్ని రైతులకు తెలియజేసీ, లాభసాటి పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ కె.హేమలత, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, సంబంధిత శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**పార్వతీపురం, డిసెంబర్ 23,మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో రెండు రోజులు ముందే క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సతీమణి బోనెల అనూష గారి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే విజయచంద్ర కుటుంబ సభ్యులతోభారీ కేకు కత్తిరించి అందరికీ ఆప్యాయంగా పంపిణీ చేశారు. ఎన్డీఏ నాయకులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా క్రైస్తవ మత పెద్దలు వేదికపై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర కుటుంబ సభ్యులకు, ప్రజలకు ఆశీర్వచనాలు అందజేశారుఈ వేడుకల్లో 5000 కు పైగా జనావళికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్వతీపురం నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమినాయకులు, ప్రజలుతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం మరిచిపోలేని అనుభూతి అని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి సభ్యులందరూ తన కుటుంబ సభ్యులేనని వారు అందరితోనూ తనకు నిత్యం అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరగాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలని దైవజనులందరూ ప్రార్థన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులోనూ జరుపుకుంటామని కూటమి శ్రేణుల హర్షధ్వానాల మధ్య ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే విజయచంద్రకు కూటమి నాయకులు, అధికారులు, అభిమానులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ట్స్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం సీతంపేట మండలం లో పెద్దూరు గ్రామం లో రైతు శిక్షణా కార్యక్రమము ను వ్యవసాయ పరిశోధనా స్థానం సీతంపేట మరియు ఆర్ట్స్ ఎన్.జి. ఓ నాబార్డు. మన్యం సహజ ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డా.పి. వెంకట రావు సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, వ్యవసాయ పరిశోధనా స్థానం సీతంపేట మినుము సాగు లో మెలుకువలు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు.

# అదిరింది..మావ....అదిరిందిరోయ్.. !

## – జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో తెర్లాం ఉపాధ్యాయుల జట్టు ప్రథమ విజేత



**తెర్లాం, డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** ఇటీవల బొబ్బిలి డివిజన్ స్థాయిలో ప్రథమ విజేత గా నిలిచిన క్రికెట్ పోటీలలో ఉపాధ్యాయ జట్టు విన్నర్ గా నిలిచిన విషయం తెలిసిందే. సోమవారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో జరిగిన పోటీలలో తెర్లాం ఉపాధ్యాయుల జట్టు ప్రథమ విజేతగా నిలిచి కప్పు కైవసం చేసుకున్నారు. విజయనగరం సెంచూరియన్ యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీలు ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ దశలో తెర్లాం ఉపాధ్యాయ క్రికెట్ టీము విజయనగరం డివిజన్ భోగాపురం టీమ్ తో పోటీపడి నాలుగు పరుగులు తేడాతో విజయం సాధించి కప్పు కైవసం చేసుకున్నారు. ఆదివారం గుర్ల టీంతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్లో 24 పరుగులు తేడాతో గుర్ల టీమును ఓడించి ఫైనల్ గా చేరుకోవడంతో తెర్లాం మండల ఉపాధ్యాయ సంఘాలు ప్రజాప్రతినిధులు ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

అలాగే ఫైనల్ మ్యాచ్లో భోగాపురం టీమ్ తో తలపడి బ్యాటింగ్ చేసిన తెర్లాం టీం నిర్ణీత 15 ఓవర్లకు 122 పరుగులు చేసింది .తదనంతరం తర్వాత బ్యాటింగ్ చేసిన భాగాపురం టీము నిర్నేత 15 ఓవర్లకు 118 పరుగులు సాధించి తెర్లాం క్రికెట్ టీంలతో పరాజయం చవి చూశారు.తెర్లాం ఉపాధ్యాయ టీం ఆడిన క్రీడాకారులు గణేష్ కిషోర్ కుమార్ శ్రీను శ్రీధర్ రామకృష్ణ సీతం ధర రాంబాబు రమేష్ జి సురేష్ బత్తిని సురేష్ ఏ రామకృష్ణ ఆటగాళ్లు తమ చక్కని ఆట తీరు ప్రదర్శించి విజయాన్నికి కారణమయ్యారు.

తెర్లాం కెప్టెన్ బాధ్యతలను ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.ఎస్ ఎం.రమేష్ టీం కోఆర్డినేటర్గా జి.సింహాచలం వ్యవహరించారు. కప్పును సెంచూరియన్ యూనివర్సిటీ రిజిస్టర్ శ్రీమతి పావని చేతుల మీదుగా స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గోపాల్ వెంకట్ నాయుడు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెర్లాం ఉపాధ్యాయుల క్రికెట్ టీంకు అహర్నిశల వెన్నంటి ఉండి ప్రోత్సాహం ఇచ్చిన మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధ రావు సేవలు ప్రశంసనీయం. ఈ పోటీలలో తెర్లాం ఉపాధ్యాయ క్రికెట్ టీమ్ ను తెర్లాం మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ఉద్యోగులు ప్రజలు తమ హర్షాన్ని ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో జరుగు పోటీలలో వీరు ఉత్తమ విజేతగా నిలిచి ట్రోఫీని దక్కించుకునేందుకు ఆ భగవంతుడు వారికి శక్తి సామర్థ్యాలు ఇచ్చి విజయం దిశగా పయనించాలని వారంతా ఆకాంక్షించారు.

# తాడివలస వర్షిణిని ఆశీర్వదించిన మాజీ మంత్రి రాజన్న దొర



**బొబ్బిలి, డిసెంబర్ 23: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం తాడివలస వేణుగోపాలరావు శ్రీమతి రత్నం దంపతుల ఆహ్వానం మేరకు సాలూరు నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు రాజన్న దొరగారు హాజరయ్యారు. ఈ మేరకు వర్షిణి ని ఆశీర్వదించారు. అలాగే బొబ్బిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ శంబంగి వేణుగోపాల్ నాయుడు బొబ్బిలి వెలమవారి కల్యాణ మండపం కు హాజరై అక్షతలు వేసి ఆశీర్వదించారు.వారితోపాటు బొబ్బిలి మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ బొబ్బిలి పట్టణ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రబీ పంటలకు సేంద్రియ ఎరువులు ఆరోగ్యకరం

## – శిక్షణా కార్యక్రమం జిల్లా సమన్వయ కర్త భారతి వెల్లడి



**పూసపాటిరేగ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** రవి పంటల కాలంలో రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా పంట దిగుబడులు పెరగడమే కాకుండా, పంటలకు పెట్టే పెట్టుబడులు కూడా తగ్గుతాయని పీఎం ఆర్కెవి వైడిపిఆర్ జిల్లా సమన్వయకర్త కే భారతి అన్నారు. మండలంలోని కుమిలి గ్రామంలో రైతు సేవ కేంద్రం పరిధిలో ఉన్న రైతులకు పూర్వ అభ్యసన గుర్తింపు శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ రైతులు రవి పంట కాలంలో వేసిన పంటల వేయకుండా పంటల మార్పిడికి అలవాటు పడాలన్నారు. ముఖ్యంగా రైతులు రసాయనక ఎరువుల మోతాదును తగ్గించి సేంద్రియ ఎరువుల మోతాదును పెంచినట్లయితే పంట దిగుబడులు పెరగడమే కాకుండా పంట పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయి అన్న ఆశా భావాన్ని భారతి వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నాగభూషణ రావు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కలుపు నివారణ, సమగ్ర పంటల సాగు సస్యరక్షణ, నానో యూరియా, నానో డిఏపి ఆవశ్యకత గురించి వివరించారు. మహిళా సాధికారత, వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం, మహిళల పాత్ర, మామిడి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమీకృత వ్యవసాయ విధానాలు, పాడి పంట అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పి.నిర్మల, కె.నీలిమ, ఉద్యాన శాఖ అధికారిని బి.భరణీ,,గ్రామ వ్యవసాయ సహాయకులు, అభ్యుదయ రైతు సురేష్ రాజు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో జూనియర్ రెడ్ క్రాస్ ఏర్పాటుకు ఆదేశాలు



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ ఏర్పాటుకు ఆయా స్కూల్స్ ను రెడ్ క్రాస్ సంస్థకి అసోసియేట్ అయ్యేలా ఆదేశాలు జారీ చేసి ఆయా స్కూల్లో కోఆర్డినేటర్ ల నియామకం చేపట్టేలా స్కూల్ హెడ్మాస్టర్లకి తగు ఆదేశాలు ఇవ్వమని కోరమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.కోట బ్రాంచ్ చైర్మన్ పి.వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర బ్రాంచ్ ఆదేశాల మేరకు వారు పంపించిన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్ను ఎంఈఓ కి ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ డి సూర్యరావు, ఎస్.కోట బ్రాంచ్ వైస్ చైర్మన్ ఏ మల్లేశ్వరరావు, లైఫ్ మెంబర్ డాక్టర్ గణేష్, డాక్టర్ మౌనిక పాల్గొన్నారు.

## అపరాల పంటపై రైతులకు అవగాహన : పాల్గొన్న ఏఓ మజ్జి



**బొబ్బిలి, డిసెంబర్ 23: మేజర్ న్యూస్ :** మండలం లోని రైతులకు అపరాల పంట పై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ప్రస్తుత పంట కాలములో ఉన్న అపరాలు పంటపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం పూత దశలో ఉండడం చేత ఈ కాలంలో ఆశించే చీడపీడలు మీద అవగాహన కల్పిస్తూ అదేవిధంగా పూత పిందె బాగా ఉండటం కోసం 19.19.19 అనే నీటిలో కరిగే ఎరువులను ఎకరానికి కేజీ చొప్పున పిచికారి చేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు గ్రామ సర్పంచ్ గంట సింహాచలం సమాచారం మరియు గ్రామ వ్యవసాయ సహాయకురాలు యెర్ర స్వర్ణ లత, రైతులు పాల్గొనడం జరిగినది.

# కూనాయవలస అంగన్వాడి కేంద్రం-2లో మినీ క్రిస్మస్ వేడుకలు



**తెర్లాం, డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూనాయ వలస అంగన్వాడి కేంద్రం -2 లో మినీ క్రిస్మస్ వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహిం చారు. బాడంగి ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ తెర్లాం సెక్టార్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ వారి సహాయ సహకారాలతో మినీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త వి.సింహాచలం(చంటి) పిల్లలకు నూతన వస్త్రాల ధరించి ఏసుక్రీస్తు పైన పలు రకాల ప్రార్థనలు సువార్తలు అందించారు. క్రిస్మస్ పండగ పైన పిల్లలకు యేసు ప్రభువు జన్మదినం పైన పలు సూచనలు చేశారు. అనంతరం పిల్లల చేత పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరినీ ఆకట్టుకునే విధంగా పిల్లల చేత నృత్య గీతాలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా పి.లక్ష్మి గర్భిణీలు బాలింతలు ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పలు సచివాలయాలను పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, డిసెంబర్ 23: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం లో పిరిడి 1 సచివాలయం స్థానిక ఎంపీడీవో రవికుమార్ తనిఖీ చేయడమైనది.సచివాలయం నందు స్వర్ణ పంచాయితీ, స్వమిత్వ సర్వే మంగళవారం పిరిడి గ్రామంలో బంగారు కుటుంబాలు తనిఖీ పి4 టీం తోటి సందర్శించడమైనది. అందు బండి ప్రసాద్ అనే వ్యక్తి తాలూకా అవసరాలు కనుగొనడం అయినది. వారు కంప్యూటర్ నేర్చుకుని అవకాశం కల్పించమని కోరి ఉన్నారు. గ్రామంలో డ్రైనేజీ సిల్క్ ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. బొబ్బిలి మండలంలో కమ్మ వలస సచివాలయం నందు స్వమిత్వ స్వర్ణ పంచాయతీ తనిఖీ చేసిన స్థానిక ఎంపీడీవో రవికుమార్ మరియు డిప్యూటీ ఎంపీడీవో వారి వెంట పంచాయతీ కార్యదర్శి ప్రియాంక మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు. బొబ్బిలి మండలంలో కమ్మ వలస గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజనం కూడా తనిఖీ చేసి ఉన్నారు. బొబ్బిలి మండలం శివడ వలస గ్రామంలో సచివాలయం తనిఖీ చేసిన స్థానిక ఎంపీడీవో రవికుమార్ మరియు డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కర్ రావు వారి వెంట పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవంతీస్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**చీపురుపల్లి డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె బాల భాస్కరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ గీతాలు, నాటికలతో ఆకట్టుకున్నారు. ఏసు ప్రభువు జననం, క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేసేలా ముందస్తు కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సోదరభావం వంటి విలువలను బోధిస్తుందని, అందరినీ ప్రేమించి, సహాయం చేస్తూ, శాంతియుతంగా జీవించడమే క్రిస్మస్ సందేశమని పేర్కొన్నారు. ఈ క్రిస్మస్ విద్యార్థుల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి, కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుకల్లో రెవరన్ సువార్త రాజు, వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఎకరాకు సాగునీరందాలి : కిమిడి

### – సాగునీటి రంగంపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే



**చీపురుపల్లి డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి శాసన సభ నియోజకవర్గ పరిధిలో ప్రతీ ఎకరాకు సాగు నీరందాలని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కళా వెంకట రావు ఇరిగేషన్ అధికారులతో మంగళ వారం రాజాం క్యాంప్ కార్యాల యంలో సమీక్షించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ డీఈ గోవిందరావు, నాలుగు మండలాలకు చెందిన జె ఈలు హాజరయ్యారు. ప్రధానంగా సాగు నీటి కాలువల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న పనులు రైతాంగ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళా వెంకటరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. సాగునీటి సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని, కాలువల నిర్వహణపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం. కాలువల పూడికతీత పనులను వేగవంతం చేయాలని సూచన. కూటమి ప్రభుత్వ లక్ష్యం– రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ రామారావు అక్కేన మధు,అంబటి తవిటి నాయుడు(రాంబాబు)లు



గరుగుబిల్లి, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మంగళ వారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షే మము మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు)లు పాల్గొన్నా రు.ఈమేరకు పార్వతీపురం నియో జకవర్గం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు) తదితరులను సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానించారు.శాసన సభ్యులు బోనెల విజయచంద్ర ఆహ్వానం మేరకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## అనాథ బాలికలకు సైకిళ్లు పంపిణీ



**రామభద్రపురం, డిసెంబరు 23 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం అనాథ బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. వీకే ఫ్యామిలీ ఫౌండేషన్, రాజస్థాన్కు చెందిన కోర్త ఫైనాన్స్ సహకారంతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన తల్లిదండ్రులులేని బాలికలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగపండు గో పాలనాయుడు చేతులమీదుగా 35 సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీకే ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించడంలో భాగం గా అమెరికాలోని డల్లాస్కు చెందిన రెల్లా శ్రీనివాస్ ఈ వీకే ఫౌండేషన్ ద్వారా 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు ఈ సైకిళ్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 850 మంది బాలికలకు సైకిళ్లు అందించారని, అలాగే 150 మంది బాలికలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున డిగ్రీ పూర్తయే స్యేవరకు ఉపకార వేతనాలు కూడా అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దూర ప్రయాణం సమస్యవల్ల బాలికలు విద్యకు దూరమవ్వకూడదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సైకిళ్లు అందిస్తున్నామన్నారు. మండల విద్యాశాఖాధికారి అమిటి తిరుమలప్రసాద్ మాట్లాడుతూ విద్యతోనే బాలికల జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని, ఈ సేవా కార్యక్రమాలు అం దిస్తున్న వీకే. ఫౌండేషన్ న్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 పెంటయ్య, ఉపాధ్యాయులు కిలపర్తి దాలినాయుడు, శంకరరావు, శాంతి, కళావతి, పీఈటీ బెవర రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటలపైన దృష్టి సారించండి

### – రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎం.పి.ఇ.ఓ. సాయి కుమార్



**తెర్లాం డిసెంబరు 23 (మేజర్ న్యూస్) :** ఈ మండలం పాముల వలస గ్రామ పంచాయితీ మధుర గ్రామం మాధం భట్ల వలస గ్రామంలో జరిగిన ఆరుతడి పంటలు ఆయిల్ ఫామ్ పంట పైన వి.చిన్నయ్య పేట ఎంపిఈఓ సాయికుమార్ మంగళవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయధికారి బొత్స శ్రీనివాసరావు ఆదేనుసారం విఏఏ సాయికుమార్ రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల లో రైతులు దృష్టి సారించాలని హార్టికల్చర్ వారు అనేక రాయితీలు అందిస్తున్న విషయాన్ని గ్రహించాలని అని అన్నారు. పెట్టుబడి సాయం కింద వేల రూపాయలు అందుస్తుందని ఆ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు ప్రతీ రైతు ఆయిల్ పామ్ పంటల పైన కర్ర లతో నిలబెట్టిన టమాటా వంటి పంటల పైన మక్కువ చూపాలని అతను రైతులను కోరారు.

## ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ ఏర్పాటు



**లక్కవరపు కోట డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట మోడల్ స్కూల్ లో మంగళవారం మాక్ అసెంబ్లీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మొత్తం 33 మంది స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఏపీ మోడల్ స్కూల్ సోషల్ డిపార్ట్మెంట్ మరియు వైస్ ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. ఇందులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కేఎల్ ఝాన్సీ రాణి. జి.భగవతి మేడం. బేగం మెడం .ఎం హైమావతి. విద్యార్థులకు అసెంబ్లీలో ఎలా వ్యవహారించాలి అనే శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి నుంచే ప్రజలను పాలించే పాలకులు అసెంబ్లీలో ఎలా వ్యవహారిస్తారు ప్రజల సమస్యలపై చర్చించి చట్టాలు ఏవిదంగా ఆమలు చేసేది ప్రాక్టికల్ గా తెలుసుకోవడం కోసం ఈ మాక్ అసెంబ్లీ నిర్వహించడం జరిగింది అని వైప్ ప్రిన్సిపాల్ తెలిపారు ఈ మాక్ అసెంబ్లీ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు స్పీకర్ ఎమ్మెల్యే మంత్రుల పాత్రలు చక్కగా పోసించారు.

## రేషన్ డీలర్లు విధిగా సమయపాలన పాటించాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 23, మేజర్ న్యూస్ :** రేషన్ డీలర్లు విధిగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ శ్రీకాంత్ ఆదేశించారు. వెలుగు కార్యాలయంలో మండలంలో రేషన్ డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేది వరకూ దుకాణాలలో అందుబాటులో ఉంటూ రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో సివిస్ డిటి శంకరరావు, డీలర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహంతి శ్రీనివాసరావు, సుంకరి ముత్యాలనాయుడు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోఉత్తర ద్వార దర్శనం



**లక్క వరపు కోట, డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలం లోని కొట్యాడ గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయం లోడిసెంబర్ 30 మంగళవారం వైకుంఠ ఏకాదశి పార్వ దినం సందర్భంగా ఉదయం 6:00 గంటల నుండి ఉత్తర ద్వారా దర్శనం మరియు లక్ష పువ్వులతో లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయబడును అని ఆలయ ధర్మ కర్త కొట్యాడ మహేష్ తెలిపారు అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రసాద వితరణ (అన్న సమారాధన) కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు భక్తులందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందాలని విజ్ఞప్తి చేశారు, ఈ పూజ కార్యక్రమంకి పువ్వులను వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ అందజేస్తున్నారు అని ధర్మ కర్త మహేష్ సర్పంచ్ కొట్యాడ దేవిలు తెలిపారు.

# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం

## అంగన్వాడీలకు 5జి స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, డిసెంబర్ 23 (మేజర్ న్యూస్) :** బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమం అమలు చేస్తుంది అని బాల్య వివాహం చేసి కన్న బిడ్డల ఆరోగ్యం తో చలగాటం ఆడొద్దు అని ఎమ్మెల్యే తల్లి దండ్రులకు హితవు పలికారు మంగళవారం వియ్యంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న 236 మంది అంగన్వాడీ సిబ్బందికి ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి 5జీ స్మార్ట్‌ఫోన్‌లు ఎల్ కోట ఎంపీడీఓ కార్యాలయం లో పంపిణీ చేశారు అలాగే మిని అంగన్వాడీ కార్యకర్త నుండీ మెయిన్ అంగన్వాడీ కార్య కర్తగా ఉన్నతీకరణ పొందిన ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేశారు కొత్తవలస, వేపాడ, ఎల్.కోట మండలాల్లో గల అంగన్వాడీ సిబ్బంది 236 మందికి స్మార్ట్‌ఫోన్‌లు అందజేశారు. సంతోషంతో అంగన్వాడీ కార్యకర్తలు సీఎం గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల 27 నవంబర్ 2025 – 8 మార్చి 2026 వరకు నిర్వహించనున్న జాతీయ ప్రచార కార్యక్రమం గురించి ఎమ్మెల్యే వివరించారు.సమాజంలో బాల్య వివాహలను నియంత్రణ చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడీ సిబ్బందికి అన్ని అవసరాలు తీర్చుతున్నాం. మౌలిక సదుపాయాలు, యూనిఫార్ములు, వంట పాత్రలు, కరెంట్ స్టవ్‌లు, కొత్తగా 5జీ స్మార్ట్‌ఫోన్‌లతో ప్రతి అంగన్వాడీకి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మని "తెలిపారు అంగన్వాడీలు అమ్మ వలే పిల్లల పట్ల బాధ్యత నిర్వహించడం జరుగుతుంది బాలింతలు గర్భిణీ ల తో పాటు వారి పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్న వీరిని అంగన్వాడీ కార్యకర్తలు అనకుండా టీచర్ లు గా ప్రభుత్వం గుర్తించి గౌరవం ఇచ్చేలా జీతాలు పెంచేలా తాను ఎమ్మెల్యే తో కలిసి కృషి చేస్తాను అని ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘు రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఏఎంసీ ఛైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు,పీఏసీఎస్ ఛైర్మన్ కోళ్ల వెంకటరమణ (శ్రీను), ఎంపీపీ గేదెల శ్రీను,తహసీల్దార్ రమేష్, ఎంఈఓ కూర్మారావు, సర్పంచ్ కెర్రు పార్వతి, సీడీపీఓ ఆర్.ఉమాదేవి,ఏసీడీపీఓ బీ. లక్ష్మి బాయ్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హిందువులపై దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**చీపురుపల్లి డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలను తీవ్రంగా ఖండిస్తూ గరివిడి సినిమా హాల్ జంక్షన్ వద్ద విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గీత ప్రకాష్ స్వామి, విశ్వ హిందూ పరిషత్ గరివిడి ధర్మ రక్షక్ కడగల శంకరరావు, బీజేపీ నాయకులు మన్నెపూరి శ్రీను, సరిది దుర్గ ప్రసాద్, త్రినాథ్, విద్య సాగర్, జనసేన నాయకులు విసినిగిరి శ్రీను, మహదేవ్ నాయుడు, విద్యా సాగర్, విద్యార్థి సంఘాల నాయకులు తుమ్మగంటి వంశీ, శేఖర్, చంద్ర శేఖర్‌లతో పాటు ఇతర రాజకీయ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు మానవ హక్కుల ఉల్లంఘనలుగా పేర్కొంటూ అక్కడి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని హిందువులకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే భారత ప్రభుత్వం కూడా ఈ అంశంపై అంతర్జాతీయ స్థాయిలో స్పందించి హిందువుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా హిందూ సమాజంపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా తమ ఐక్యతను, సంఘీభావాన్ని చాటుతూ శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు కొనసాగితే మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# పేరుకే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం.. కార్యకలాపాలు జరగక రైతుల నిస్తేజం



**పూసపాటిరేగ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** రైతులకు మేలు చేస్తామని, పండించిన దాన్యం దళారీల భారీన పడకుండా తక్షణం కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రం నేడు దయనీయ స్థితిలో ఉంది. మండలంలోని కుమిలి ఆర్బికే కేంద్రంలో ఒకటి రెండు రోజులు రైతుల నుంచి సేకరించిన కొనుగోలు తర్వాత సాంకేతిక కారణాలను ఎరగా చూపి కొనుగోలు ప్రక్రియ సాగకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండగ దగ్గర పడుతుండడంతో వందల ఎకరాలలో వేసి పండించిన పంటను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకుందామన్న రైతులకు నిరాశే మిగిల్చితోంది. ఏర్పాటుచేసిన కేంద్రం వద్ద ట్రక్ సీట్లను జనరేట్ చేయకపోవడంతో పాటు వాహనాలను కూడా రైతులకు అందుబాటులోకి తేవకపోవడంతో వేలాది టన్నుల ధాన్యం కళ్ళల్లోనే ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క దళారులు కూడా రైతుల పంట పొలాలకు వచ్చి నిల్వచేసిన ధాన్యాన్ని మాకు ఇస్తే వెంటనే డబ్బులను ఇస్తామని రైతులకు ఎరపెట్టే ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయినప్పటికీ భోగాపురం పౌరసరఫరాల శాఖ అధికారులు గానీ, రెవిన్యూ అధికారులు గానీ, వ్యవసాయ శాఖ కూడా పట్టించుకోకపోవడం వలన ఈ పరిస్థితి దాపురించిందంటూ రైతులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. పండించిన పంట రాశులను కల్లాలోనే కాపలా కాసుకోవడం భారంగా మారిందని, అప్పటికి అధికారులు స్పందించుకుంటే తమ ధాన్యానికి దళారులకు ఇవ్వక తప్పదని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారిని కె నీలమను వివరణ కోరగా రైతులకు ఇబ్బంది లేకుండా ట్రక్ షీట్ జనరేట్ చేసి ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# గనివాడ పంచాయతీ నుంచి నిడుగట్టును విడదీయడానికి గ్రామ సభ



**లక్కవరపు కోట డిసెంబర్ (మేజర్ న్యూస్) :** మండలం లోని గనివాడ పంచాయతీలో గల శివారు నిండుగట్టు గ్రామం ను గని వాడ పంచాయతీ నుంచి వేరు చేసి నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలి అని నిడుగట్టు గ్రామ ప్రజలు కోరుతున్న నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశం మేరకు కార్య దర్శి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో గ్రామ సభ మంగళవారం గనివాడ గ్రామం లో నిర్వహించడం జరిగింది ఈ చర్చ లో ఇరు గ్రామాల ప్రజలు పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా గని వాడ లోప్రస్తుతం సుమారు 2000 మంది వాటర్సు ఉండగా ఇరు గ్రామాల ఓటర్ల ను వేరు చేసి చూడగా గని వాడ కి 1080 నిడుగట్టులో 850 మంది ఓటర్లు ఉన్నట్టు గుర్తించారు ఇలా ఇరు గ్రామాల ఓటర్లను విడదీసిచుస్తే పంచాయతీ ఏర్పాటు కు కావాల్సిన జనాభా నిడుగట్టు గ్రామం కి ఉందని వెంటనే అధికారులు చొరవ తీసుకుని నిడుగట్టు గ్రామంకు పంచాయతీ హోదా కల్పిస్తే రానున్న పంచాయతీ ఎన్నికల్లో నూతన పంచాయతీ కార్యవర్గం ఏర్పాటు అవుతుంది అని ఈ గ్రామ సభలో పాల్గొన్న సుమారు 250 మంది నిడుగట్టు ప్రజలు సంతకాలు పెట్టి పంచాయతీ కార్యదర్శి అందజేశారు . ఈ కార్యక్రమంలో రెండు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చొక్కాకుల మల్ల నాయుడు . గనివాడ గ్రామపంచాయతీ సర్పంచ్ రవ్వ శివ శంకర్ . గుల్లి పల్లి కుమారి. గేదెల ఆదిత్య విజయ్ కుమార్. సూరెడ్డి అప్పలనాయుడు. గుడివాడ ప్రసాద్. రొంగలి సూర్యారావు. గుడివాడ మల్లునాయుడు, ప్రజలు. యువకులు పాల్గొన్నారు.

# గ్రామ "ముస్తాబు"లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

## – సర్పంచ్ సింహాచలమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం – పరిశీలించిన ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు





గరుగుబిల్లి, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:గ్రామ పంచాయతీల పరిధి లో సర్పంచ్ ల ఆధ్వర్యంలో గ్రామ "ముస్తాబు"కార్యక్రమం నిర్వహించాలని ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ, పార్వతీపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్య క్షులు ఆవాల రామకృష్ణ ,గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆవాల కన్నయ్య ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఇప్పటికే గ్రామ"ముస్తాబు" కార్యక్ర మంలో భాగంగా కార్యక్రమం విజయ వంతంపై గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ, పార్వతీ పురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ప్రస్తుతం గ్రామపంచాయతీ పరిధిలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహ చలమమ్మ తెలిపారు.గ్రామ పంచాయతీలో చేపడుతున్న ముస్తాబు కార్యక్రమంలో భాగంగా కాలువల్లో తొలగిస్తున్న పూడికల పనులను మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు పరిశీలించారు. గ్రామం లోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం దోమల నివారణ మందు ను పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతోందని గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ, పంచాయతీ కార్య దర్శి అడ్డూరి లలితకుమారిలు తెలి పారు.పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులతో పాటు గ్రామ పంచాయతీల శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరుగు తుందని పేర్కొన్నారు.అదే విధము గా గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో తొలగించిన పూడి కలను గ్రామం శివారుకు ట్రాక్టర్ తో తరలించడం జరుగుతోందని సర్పం చ్ సింహాచలమ్మ,ఆవాల రామ కృష్ణ,ఆవాల కన్నయ్యలు తెలియ జేశారు.

## కొత్తవలస మండల పిఆర్‌టియు మండల పార్టీ అధ్యక్షునిగా చుక్క ఈశ్వరరావు ఏకగ్రీవం

**కొత్తవలస డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** కొత్తవలస మండల ఉపాధ్యాయ పిఆర్టియు మండల పార్టీ అధ్యక్షులుగా చక్ర ఈశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో దాబాలు ఎంపీపీ స్కూల్లో మండల పార్టీ పిఆర్టియు కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో నా కార్యవర్గ ఎన్నిక కూడా నిర్వహించారు . నూతనంగా ఎన్నికైన ఈశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోగల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షులు-చుక్క ఈశ్వర అప్పారావు, ప్రధాన కార్యదర్శి టి.బ్రహ్మాజీ, గౌరవ అధ్యక్షులు ఎం.నాగభూషణం, అసోసియేట్ అధ్యక్షులు బి.నాయుడు బాబు, ఉపాధ్యక్షులు.1. ఐఎస్ఎన్ రవికుమ 2. పి.శంకర 3. కె.వెంకటరావు మహిళా ఉపాధ్యక్షులు 1.జి.శ్రీదేవి, 2. పి.సునీత, మహిళా కార్యదర్శి ఎస్. సుధా నిర్మల కార్యదర్శులు 1 బి.జగన్నాధ రావు 2.బి.రవికుమార్ 3. వై.ఎన్.ఎ.పైడి రాజు, 4. ఎన్.ఆంజనేయులు, 5.ఎ.చంద్ర శేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు. 1.పి. బాలా మణి 2.కె.పోలిరాజు 3.ఎం. అప్పలరాజు 4.ఎల్.అప్పలరాజు మధులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన తెలియజేశారు.

## మూడవ రోజు కొనసాగిన పల్స్ పోలియో కార్యక్రమం

**డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్, డాక్టర్ కె.కార్తీక్‌లు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమం లో భాగముగా మండల పరిధిలోని గరుగుబిల్లి,రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామాల్లో మూడవ రోజు మంగళ వారం వైద్య సిబ్బందితో పాటు అంగ న్వాడీ సిబ్బంది సర్వే చేపట్టారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలి యో కార్యక్రమంలో పల్స్ పోలియో చుక్కలు వేయని పిల్లలకు ఇంటింటి సర్వేలో భాగంగా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని గరుగు బిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్, డాక్టర్ కె కార్తీక్ లు వెల్లడించారు.అదే విధంగా ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ఇటు క బట్టీలు వద్ద ఒడిస్సా రాష్ట్రముకు చెందినవారు ఉంటున్నారని ఈమేర కు అక్కడ ఉన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిం దని పేర్కొన్నారు.మండలంలో లక్ష్యానికి మించి పిల్లలకు పల్స్ పోలి యో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారులు డాక్టర్ తిరుమల ప్రసాద్ డాక్టర్ కె కార్తీక్ లు తెలిపా రు. మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమయ్యింద న్నారు.పార్వతిపురం పాలకొండ ప్రధాన రహదారి పరిధి లోని రావివలస జంక్షన్ బస్ స్టాప్ వద్ద బస్సులను ఆపి ఇంకా పల్స్ పోలియో చుక్కలు వేయించి పిల్లలకు వేయడం జరుగుతుందని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఇఓ ఎస్ఎస్ ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ గుంట్రెడ్డి సురేష్ కుమార్ తెలిపారు.

## మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువతకు అనేక రుగ్మతలు



**సీతానగరం డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువకులకు అనేక రుగ్మతలు కోని తేర్చుకుంటున్నారని ప్రొహిబిషన్&ఎక్సైజ్ సీఐ డి పద్మావతి అన్నారు. ఈ మేరకు ప్రొహిబిషన్ &ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జోగంపేట స్కూల్ ఆఫ్ ఎక్స్చేంజ్ పాఠశాలలో విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలనలో భాగంగా విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల ప్రజలు ముఖ్యంగా దేశానికి వెన్నుముక అయినటువంటి యువత వీటికి అలవాటు పడి అవి లేకపోతే జీవితమే లేదని అన్నట్టుగా తయారవుతారని అంతేకాకుండా యువతకు అనేక ఆశలు కల్పించే మారకద్రవ్య రవాణాకు వేరే ప్రశ్నలనే దీనిపై యువత అప్రమత్తంగా ఉండాలని మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనర్థాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు.ప్రొహిబిషన్&ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ముస్తాబు"కు సర్పంచ్ సింహాచలమమ్మ సహకారం

**– పాఠశాలలకు సామాగ్రిని పంపిణీ చేసిన ఆవాల రామకృష్ణ – "ముస్తాబు"విజయవంతంకు చర్యలు ఆవాల రామకృష్ణ**



**గరుగుబిల్లి,డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత లక్ష్యముగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి చేసిన వినూత్న ఆలోచనతో ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమము విజయవంతంకు చర్యలు చేపడుతున్నామని మండల పరిధిలోని తోటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాటు అంగన్వాడీ కేంద్రాలకు ముస్తాబు కార్యక్రమానికి అవసరమైన సామాగ్రిని మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మతో పాటు పార్వతిపురం మన్యం జిల్లా బిసి సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు కృషి చేయడం పట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మతో పాటు ఆవాల రామకృష్ణ లను అభినందించారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ మాట్లాడుతూ తోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు ఇదే పంచాయతీ పరిధిలోని నందివానివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ముస్తాబు కార్యక్రమానికి అవసరమైన సామాగ్రిని అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న"ముస్తాబు" కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం ఆత్మవిశ్వాసం మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. పార్వతిపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలకు భోజనం చేసే ముందు చేతులు కడుక్కునేందుకు అవసరమైన సామాగ్రిని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ తోపాటు పార్వతిపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్యలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గోవిందు జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర

**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి – రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీడిక అసిరి డిమాండ్**



**మక్కువ, డిసెంబర్ 23,(మేజర్ న్యూస్) :** జాతిపిత మహాత్మా గాంధీ పేరిట ప్రస్తుతం కొనసాగిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసి ఎందుకే క్యాంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలంటూ మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వి బి జి రామ్ జి నూతన గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ను ఉపసంహరించుకోవాలంటూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీడిక అసిరి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. 2005 లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని, వలసలను నిర్మూలించేందుకు అందరికీ ఉపాధి గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది. కానీ రాను రాను ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధులను తగ్గించే వేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్థానంలో వికసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని తీసుకు రావడం జరిగిందని ఆయన విమర్శించారు. పథకం మార్పులో భాగంగా కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తుంది. మిగిలిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మార్పులు చేశారు. దీని వలన గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిగా ఎత్తివేసే పరిస్థితి వస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ,పథకానికి నిధులను కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా సమకూర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేస్తూ డిప్యూటీ ఎంపీడీవో , ఎనచ సూర్యనారాయణకు , ఉపాధి ఏపీవో, ఎస్ ఈశ్వరమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకుల మర్రి బుగిలమ్మ, ఎం ప్రసాద్, బొండపల్లి వెంకటి, సీతయ్య, తౌడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# పాలకొండ పట్టపగలే దొంగల భీభత్సం.. అమ్మవారి నగలపై కన్నేసిన కేటుగాళ్ళు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ కొండాపురం గ్రామంలోని గాయత్రి దేవి ఆలయంలో అమ్మవారి నగల అపహరణకు గురి అయ్యాయి. మంగళవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో భక్తుల్లా గుడిలోకి ఎంటరైన దొంగలు, అమ్మవారి విగ్రహంపై ఉన్న బంగారం అపహరించారు. ఘటన స్థలానికి చెరుకుని పాలకొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పాలకొండ పట్టణం దొంగల భయంతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కొండాపురం గ్రామంలోని గాయత్రి దేవి అమ్మవారి ఆలయంలో దొంగలు భీభత్సం సృష్టించారు. ఏకంగా అమ్మవారి విగ్రహం మీద ఉన్న బంగారాన్ని దోచుకుపోయేందుకు సైతం తెగించారు. ఉదయం భక్తుల్లా ఎంటర్ అయిన దొంగలు, పంతులు గారు టిఫిన్ కోసం బైటకి వెళ్లిన సమయం దాక నక్కి ఉండి దోచుకున్నట్టుగా తెలుస్తుంది. అమ్మవారి మూలవిరాట్ మెడలోని 4 మంగళ సూత్రాలు, అమ్మవారి ముక్కు పుడక, అమ్మవారి బంగారు నేత్రాలు దోచుకున్నారని తెలుస్తుంది. వెంటనే ఘటన స్థలంలోకి పోలీస్ సిబ్బంది చేరుకొని క్లూస్ కలెక్ట్ చేసే పనిలో పడ్డారు. ఒక దంపతుల జంట ఈ దుర్గటనకు ఒడిగట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

# విశాఖలో సరికొత్త స్టోర్ ని లాంచ్ చేసిన శ్రీ జగదాంబ పెరల్స్

**విశాఖపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన పెరల్ జ్యువెలరీ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్న శ్రీ జగదాంబ పెరల్స్ విశాఖపట్నంలో తమ నూతన స్టోర్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే తెలంగాణ, కర్నాటక వినియోగదారులకు విస్తృతమైన సేవలు అందిస్తున్న శ్రీ జగదాంబ పెరల్స్ ఇప్పుడు జాతీయ స్థాయిలో విస్తరించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా విశాఖలోని ఇనార్బిట్ మాల్ లో సరికొత్త స్టోర్ ని ప్రారంభించింది. వారసత్వం, హస్తకళ, స్వచ్ఛత మరియు నమ్మకంపై నిర్మించబడిన బ్రాండ్ యొక్క 100 సంవత్సరాల వారసత్వంలో ఈ మైలురాయి ఒక కీలక అడుగు అని శ్రీ జగదాంబ పెరల్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ అవనీష్ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్‌లో నాలుగు, బెంగళూరులో రెండు స్టోర్‌లతో పాటూ విశాఖలో ప్రీమియం ముత్యాల ఆభరణాలకు బలమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా గుర్తించబడిందన్నారు. వైజాగ్‌తో సహా కొత్త నగర విస్తరణలు రాబోయే సంవత్సరంలో 10 నుంచి 15 శాతం పెరుగుతున్న ఆదాయాన్ని అందిస్తాయని బ్రాండ్ ఆశిస్తోందన్నారు. రిటైల్ విస్తరణ & మార్కెటింగ్ హెడ్ దీపక్ కుమార్ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ మాకు కీలకమైన మార్కెట్. మా వైజాగ్ ప్రారంభం ఇందుకు కీలకమైన ముందడుగు మరియు వ్యక్తిగతీకరించిన ఇన్ స్టోర్ సేవతో కస్టమర్ నిశ్చితార్థాన్ని మరింతగా పెంచడంలో సహాయపడుతుంది." అని అన్నారు. శ్రీ జగదాంబ పెరల్స్ 2000 కి పైగా డిజైన్లతో మరియు ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ని కలిగి ఉన్నాయని చెప్పారు.

SRI Jagdamba Since 1924
PEARLS • GOLD • DIAMONDS

# ఆమదాలవలసలో మెగా జాబ్ మేళా

**– వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే కార్యాలయం**



**ఆమదాలవలస, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవరి 2వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ చదివి, 16 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులని తెలిపారు. జాబ్ మేళాలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు చిత్తూరులో గల అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో శాశ్వత ఉద్యోగం కల్పిస్తారన్నారు. నియోజకవర్గంలో ఉన్న యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్స్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

**– జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి పూజ**



**పాడేరు, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండల రెవెన్యూ అధికారి, ఆర్డీవో లాగిన్ లో పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. మంగళవారం ఐటిడిఏ పీవో ఛాంబర్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము లో ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్, సర్వే సంబంధిత సమస్యలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్, రీసర్వే సంబంధిత సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ శత శాతం పూర్తి చేయాలనీ, పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాల సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు తీసుకోవాలన్నారు. స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు సమగ్ర సమాచారంతో చేపట్టాలన్నారు. పీ ఎం జన్ మన్ పథకంలో భాగంగా మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గృహ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటలో ప్రభుత్వ రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఇంచార్జ్ పివో శుభం నొక్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ తో జనసేన ఇన్చార్జ్ ప్రవీణ్



**నరసన్నపేట, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ మంగళవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణ శివ శ్రీనివాస్(కె.కె)ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ పరిస్థితి, కూటమి సర్కార్ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో జనసేన భాగస్వామ్యంపై ఇరువురి మధ్య జరిగింది.

# ముందస్తు కురిగాం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యంజిఆర్




**కొత్తూరు, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కురిగాం గ్రామంలో చింతాడ తేజ్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఏసూ క్రీస్తు బోధనలు, ప్రేమాభిమానాలు చూరగొన్నాయ ని,అన్నివర్గాల ప్రజలు ప్రేమ తో మెలగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో పేద వితంతువులకు చీరలను ఎమ్మెల్యే గోవిందరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమం లో మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు , రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తర కొండ మోహనరావు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు , కోపరేటివ్ మాజీ చైర్మన్ ఆగతముడి అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ పైల లక్ష్మణరావు. కోపరేటివ్ డైరెక్టర్ అరుబోలు దశరథ రావు, మండల నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గురుగుబెల్లి రమణారావు ఎన్నిక

**– ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక**





**ఆమదాలవలస, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమదాలవలస ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గురుగుబెల్లి రమణారావు ఉపాధ్యక్షునిగా తాండ్ర అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శిగా అన్నెపు మోహనరావు, కోశాధికారిగా లక్కోజీ దుర్గారావు, సంయుక్త కార్యదర్శిగా పేడాడ వాసుదేవరావు, గౌరవ అధ్యక్షునిగా గురుగుబెల్లి ప్రసాదరావును ఎన్నుకున్నారు.ఈ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికలు ఆమదాలవలస మండలం అక్కులపేట సమీపంలోని జగ్గునాయుడు తోటలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులందరికీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏపీడబ్ల్యూజే నాయకులు నల్లి ధర్మారావు, ఎన్.ఈశ్వరరావు బెండి నర్సింగరావుతో పాటు జర్నలిస్టులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గురుగుబెల్లి రమణారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నల్లి ధర్మారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని సజీవంగా నిలబెట్టే ప్రక్రియలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జర్నలిస్టులు నిత్య శ్రామికులని, శ్రమ తెలియని వారిని కొనియాడారు. సమాజ హితం కోరే వార్తలు రాస్తే గుర్తింపు లభిస్తుందని చెప్పారు. జిల్లాలో ఆమదాలవలస నియోజకవర్గ రాజకీయాలకు, జర్నలిస్టులకు ప్రత్యేక పాత్ర ఉందని సోదాహరణంగా చెప్పారు. ఆమదాలవలస నియోజకవర్గానికి విలువైన చరిత్ర ఉందని అన్నారు. సంగమయ్య కొండ, దంతపురి, పాండవుల మెట్ట వంటి చారిత్రక ప్రదేశాలు ఉన్నాయన్నారు. రాజకీయంగా ఆరుసార్లు ఎంపీగా ఎన్నికైన బొడ్డేపల్లి రాజగోపాలరావు, నారాయణపురం ప్రాజెక్టు కోసం పదవిని త్యాగం చేసిన తమ్మినేని పాపారావు వంటి వారు ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారని గుర్తు చేశారు. త్యాగాలు చేసిన వారిని గుర్తు చేసే బాధ్యత జర్నలిస్టులకు ఉందన్నారు. తెలుగు వాడుక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు ఈ నియోజకవర్గంలో సరుబుజ్జిలి మండలంలో జన్మించారని, మహాత్మా గాంధీ తొలిసారిగా దూసి రైల్వే స్టేషన్ లో అడుగు మోపారని గుర్తు చేశారు. జర్నలిస్టులు కేవలం వార్తలు రాసే వారే కాదని, చరిత్ర నమోదు చేసే వారిని చెప్పారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.రమణారావు మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం చేయాలన్నారు. పాత్రికేయ వృత్తి సవాళ్లతో కూడుకున్నది అన్నారు. జర్నలిజంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని సోషల్ మీడియా ప్రవేశంతో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. పాత్రికేయులందరం కలిసికట్టుగా ఉందామని చెప్పారు. జర్నలిస్టుకు ఎటువంటి సమస్య వచ్చిన అందరూ కలిసి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు పోయి ప్రెస్ క్లబ్ పటిష్టతకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బెండి నర్సింగరావు ఎన్.ఈశ్వరరావు టి. ధనుంజయరావు గురుగుబెల్లి రామచంద్రరావు, పైడి రాము తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో బూర్జ సరుబుజ్జిలి, ఆమదాలవలస జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ గా పదోన్నతి పొందిన దేవికి సన్మానం



**దేవరాపల్లి, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీగా విధులు నిర్వహిస్తూ, గ్రామ ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించిన బి.దేవిని మంగళవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్‌లో స్టాఫ్ నర్స్‌గా ఎంపిక కావడంతో ఎంఎల్‌హెచ్‌పీ బాధ్యతలకు రాజీనామా చేసి వియ్యంపేట గ్రామానికి వెళ్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సత్కార కార్యక్రమం అనకాపల్లి జిల్లా టీడీపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చల్లా కృష్ణవేణి ఆధ్వర్యంలో స్థానిక ఎరకాలమ్మ గుడి వద్ద జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఆమె అందించిన సేవలను వారు కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎరకాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నానాజీ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన భీమర శెట్టి శ్రీనివాసరావు



**మునగపాక, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు మర్యాదక పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి ఎలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని, అనకాపల్లి బైపాస్ అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో కోల్పోతున్న బాధితులకు త్వరగా పేమెంట్లు అందజేయాలని, అచ్యుతాపురం సెజ్ కంపెనీల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోనికి విధిగా తీసుకువెళుతున్నామని భీమర శెట్టి శ్రీనివాసరావు అన్నారు.

## పల్స్ పోలియో లక్ష్యం పూర్తి – వైద్యాధికారి శ్రీనివాస్



**రావికమతం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** పల్స్ పోలియో కార్యక్రమం మంగళవారంతో లక్ష్యాన్ని చేరుకున్నామని రావికమతం పిహెచ్సి వైద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు . పీహెచ్సీ పరిధిలో 3641 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా ఆదివారం 3471 మంది పిల్లలకు మాత్రమే పోలియో చుక్కలు వేయగలిగేమన్నారు. సోమ మంగళవారంలో తమ సిబ్బంది ఇంటింటికి తిరిగి 173 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి లక్ష్యాన్ని చేరుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి సి హెచ్ ఓ హేమసుందర్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ సహాయ సహకారాలు అందించరని తెలిపారు.

## బత్తుల తాతయ్య బాబుకు శుభాకాంక్షలు వెల్లువ




**దేవరాపల్లి, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన బత్తుల తాతయ్య బాబును వడ్డాది గ్రామంలోని ఆయన నివాసంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. బి. కింతాడ గ్రామానికి చెందిన తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బత్తులను ఘనంగా సత్కరించి బెల్లం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి. కింతాడ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు విడుదల సత్యారావు, బొబ్బిలి సత్తిబాబు, బొబ్బిలి సత్యనారాయణ, కడిమి కృష్ణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**పాయకరావుపేట, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణంలో ఉన్న కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరియన్న,మేనేజర్ సిస్టర్ తంకం జాన్, ప్రిన్సిపల్ సిస్టర్ సంతాన్ థామస్,వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ వేణి,సిస్టర్ నీలిమ,సిస్టర్ సిలి,పిఈటి శ్రీను,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెట్టండి

**: అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి**



**రావికమతం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** రానున్న సంక్రాంతికి మండల పరిధిలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా తగిన నిఘా ఏర్పాటు చేయాలని అనకాపల్లి డిఎస్పి శ్రావణి ఆదేశించారు.. మంగళవారం ఆమె రావికమతం కొత్తకోట పోలీస్ స్టేషన్లు తనిఖీ చేశారు ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న సంక్రాంతికి జూదం, అశ్లీల నృత్యం, పందాలు కు చెక్ పెట్టేందుకు నిఘా ఉంచాలని సూచించారు. మహిళల రక్షణకు బస్టాండ్ పాఠశాలలు, నిర్మానుష ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు తరచూ వాహనదారులకు కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. వచ్చే ఏడాది పంచాయతీ ఎన్నికలు నోటిఫికేషన్ జారీ అవకాశం ఉన్నందున ఎప్పటినుండే సమస్యాత్మక గ్రామాలపై నిఘా పెంచాలన్నారు. పల్లె నిద్ర నిర్వహించి నేర చరిత కలవారిని బైండోవర్ చేయాలని వివరించారు గంజాయి అక్రమ రవాణా కు అవకాశం ఉన్న మార్గాలపై నిఘా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, రావికమతం ఎస్ఐ రఘువర్మ, కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రేప్స్ & డివాస్, ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్ఓ సహకారంతో నీరు'స్ నూతన స్టోర్



**విశాఖపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్ఓ ద్వారా క్యూరేట్ చేయబడిన నీరు'స్ న్యూ లుక్ ప్రత్యేక ఆధునికరించబడిన స్టోర్ ను నగరంలోని అప్ ల్యాండ్స్ ఏరియా లో అందుబాటులోకి తీసుకువచ్చారు. డ్రేప్స్ & డివాస్ ప్రదర్శించిన ప్రథమమైన అనుభవజన్య ఫ్యాషన్ సహకారంతో నీరు'స్ వస్త్రాలు నగర వాసులకు లభిస్తాయని ఈ సందర్భంగా ఆ స్టోర్ హెడ్ అవినీష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమం నీరు'స్ ఇండియన్ ఎథ్నిక్ వేర్తో, రెడ్ మ్యాగజైన్ ఈవెంట్ మరియు మీడియా పార్టనర్ గా సహకారంతో నిర్వహించబడింది. కాన్సెప్టువలైజ్ చేయబడిన డ్రేప్స్ & డివాస్, సంప్రదాయ డ్రేపింగ్ ను సమకాలీన దృక్పథంతో తిరిగి , నీరు'స్ స్టోర్, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నీరు'స్ పునరుద్ధరించబడిన ఫ్లాగ్షిప్ స్టోర్ కార్యక్రమంలో నీరు'స్ నుండి అవినీష్ కుమార్, ఎండీ, ప్రియా కుమార్, హెడ్ డిజైనర్ మరియు సుచితా అహూజాబీ అమృత కుమార్, ఛైర్పర్సన్ ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్ఓ విజయవాడ, రజినీ చిత్ర, వైస్ ఛైర్పర్సన్ మరియు ప్రముఖ సామాజిక వ్యక్తి గంట శారద తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ని కలిసిన పెంటకోట విజయ్



**మునగపాక, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ మంగళవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు, గతంలో సొంత నిధులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మించి తెలుగుదేశం పార్టీ విధేయుడినిగా నిలబడి కూటమి ప్రభుత్వం విజయానికి, మరియు రానున్న స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి అవసరమని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఆడారి ఆనందు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ చర్చించారు.

# కాణిపాకం బోర్డు డైరెక్టర్ చల్లా దంపతులకు ఘనసత్కారం



**దేవరాపల్లి, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, రైవాడ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లా నానాజీ, మాజీ సర్పంచ్ చల్లా కృష్ణవేణి దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. శ్రీ కాణిపాక స్వయంభు దేవాలయం పాలకమండలి డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టారు. వారిని మంగళవారం స్థానిక ఎరకాలమ్మ గుడి వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రైవాడ ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ స్కూల్ చైర్మన్ చల్లా సన్యాసప్పుడు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న కార్యకర్తను గుర్తించి రాష్ట్ర స్థాయిలో కాణిపాక టెంపుల్ డైరెక్టర్ ఇవ్వడం ఆ ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, యువ నేత నారా లోకేష్ కి, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. చల్లా నానాజీ మాట్లాడుతూ కష్టపడి పార్టీకి పనిచేసే వారికి ఏదో ఒక రోజున తప్పనిసరిగా పార్టీ గుర్తిస్తుందని దానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు, నారా లోకేష్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆత్మీయ కలయక



**మునగపాక, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలంలో గల గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మంగళవారం ఆత్మీయ కలయక ఏర్పాటు చేశారు, గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేశామని అన్నారు, శాశ్వతంగా గుర్తిండి పోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేసామని అన్నారు, రాజకీయాలకు పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించామని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు మద్దాల ధనలక్ష్మి నాగ అప్పారావు, సుందరపు తాతాజీ,దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు, కాండ్రేగుల నూకరాజు, దాసరి అప్పారావు, జామి సింగర్ రాజు, గనిరెడ్డి సూరిబాబు, కర్రీ పెద్దబ్బాయి, కారుకొండ రాజు, గంటవానిపాలెం అప్పలరాజు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు,ఇల్లా శిరీష నాగేశ్వరరావు, మల్ల కాశి సురేష్, బొడ్డేడ బుజ్జి, కర్రీ మోహన్రావు, శరగడం జగన్నాథరావు, బొగడ కుర్తీ గణేష్, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ లో జనవరి 26 న జరిగే రిపబ్లిక్ పెరేడ్ కి ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థిని శ్వేత



**పాయకరావుపేట, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రకాష్ విద్యా సంస్థల అనుబంద సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థిని తుంపాల శ్వేత జనవరి 26 న ఢిల్లీ లో జరిగే రిపబ్లిక్ పెరేడ్ కి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ విద్యార్థిని ఎన్.సి.సి 3వ ఆంధ్రా బాలికల బెటాలియన్ నుండి ఎంపికైందని,ఇప్పటివరకూ 8 క్యాంపులలో ఎంపికై చివరగా ఈ నెల 29 నుండి జనవరి 25 వరకూ జరిగే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు లో శిక్షణ తీసుకొని జనవరి 26 న ఢిల్లీలో జరిగే ఆర్.డి పరేడ్ లో పాల్గొనున్నట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా తమ విద్యా సంస్థల నుండి ఎన్ సి సి ద్వారా రిపబ్లిక్ డే పరేడ్ కి 11 మంది ఎంపికయ్యారని ఆయన తెలిపారు.ఇంతటి ప్రతిష్టాత్మక క్యాంపు కి ఎంపికైన విద్యార్థిని శ్వేత ను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు,సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**దేవరాపల్లి, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న లైసెన్స్ ఎరువుల దుకాణాలను చోడవరం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏడిఏ ) వి. రవీంద్ర మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దేవరాపల్లి లోని హేమ రైతు డిపో, గ్రోమోర్ షాప్, శ్రీ వెంకట నాగ చైతన్య రైతు డిపో షాపులను స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ తో కలిసి తనిఖీ చేసి యూరియా నిల్వలను రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఎరువుల దుకాణం యజమానులు అందరూ రైతులకు తెలిసేలా షాప్ బయట ధరల పట్టిక పెట్టాలని, రైతులకు విక్రయించిన వస్తువులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని షాపు యజమానులను ఆయన ఆదేశించారు. ఏ రైతుకు ఎరువులు ఇస్తున్నారో బిల్లు బుక్ లో ఆ రైతు సంతకాలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు సాయంకాలం షాపు మూసి వెళ్లే ముందు స్టాక్ బుక్ లో ఇంకా ఎంత స్టాక్ ఉంది రాసి వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం రైతులకు సరిపడా యూరియా గ్రామ రైతు సేవా కేంద్రాల్లో, మన గ్రోమోర్ షాపులో, శ్రీ వెంకట నాగ చైతన్య రైతు డిపో షాప్ లో సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులందరూ మీ పంటకు సరిపడా యూరియా రప్పించి ఇవ్వడం జరుగుతుందని, పంటకు ఎంత మోతాదు 20 వేయాలో స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని అడిగి వారి చేసిన సూచనలు అనుగుణంగా ఎరువులు వాడి పంట నాణ్యత, మంచి దిగుబడులు పొందాలని అయినా రైతులకు తెలియజేశారు. అదేవిధంగా పురుగు మందులను తనిఖీ చేసి రెండు నమూనాలను సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం తిరుపతిలో ఉన్న పురుగు మందుల పరీక్ష కేంద్రమునకు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్ ఉన్నారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులను కలిసిన ఆడారి మంజు మిత్ర బృందం



మునగపాక డిసెంబర్ 24 మేజర్ న్యూస్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు రెండవసారి ఎన్నిక నియమించినందున అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జనరల్ సెక్రెటరీ సుంకర రమణమ్మ, కొత్తకోట నేలవేణి, డి లక్ష్మి, రత్నమాల, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ స్వరూప, తులసి, తదితరులు తాతయ్య బాబు స్వగృహ నందు కలిసి అభినందనలు తెలియజేశారు, రానున్న స్థానిక ఎన్నికలలో మీ, మా కమిటీ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి జనసైనికులు అంకితభావంతో పనిచేయాలి

**– జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి జనసైనికుడు అంకితభావంతో పనిచేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, విద్యుత్ సమస్యలు వంటి మౌలిక వసతుల అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై ఉండడమే పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని, ఆ పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ ప్రకటించే అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు నరసింహారావు, ప్రగడ కృష్ణ అరవ లక్షణరావు నాయకులు గుడివాడ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ, బొడ్డు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చాగంటి ని కలిసిన ఎమ్మెల్యే శంకర్...

**శ్రీకాకుళం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో 80ఫీట్ రోడ్డులోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో "భగవద్గీత లో నిత్య జీవితం' అంశంపై బ్రహ్మశ్రీ డా. చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాలు అందించేందుకు శ్రీకాకుళం వచ్చిన సందరరేగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్న శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గోండు శంకర్ .



## సచివాలయ సిబ్బంది క్యాడర్ తో ఆత్మీయ సమ్మేళనం




**గోపాలపట్నం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** విశాఖ పశ్చిమ నియోజకవర్గం టిడిపి కార్యాలయం గోపాలపట్నం ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో 90,91,వార్డ్ సచివాలయం సిబ్బంది క్యాడర్ తో ఆత్మీయ సమావేశం నిర్వహించాడం జరిగినది. ఈ సమావేశంలో గణబాబు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయాలని అర్హులందరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పథకాల జీవోలపై పూర్తి అవగాహనతో ఉండాలని , వార్డ్ స్థాయిలో శానిటేషన్ , వాటర్ సప్లై,సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత మౌర్యసింహ్ జోనల్ కమిసనర్స్ రాము, శంకరరావు,90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ,వాటర్ సప్లై డిఇ వీరయ్య కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, శరగడం అరుణ్ కుమార్, రెవెన్యూ,జీవీఎంసీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది,బూత్ స్థాయి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

**- వార్డు కార్పొరేటర్ కెల్ల - వార్డు అధ్యక్షులు ఏడువాక**



**ఆరిలోవ, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధి దీనదయాళ పురం గ్రామంలో స్థానిక సమస్యలపై గ్రామ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, జీవీఎంసీ అధికారులు స్థానిక నాయకులతో కలిసి పర్యటించి సిసి రోడ్లు, కాలువలను వీధి దీపాలు, త్రాగునీటి సమస్యల గురించి స్థానికులు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ కి తెలియజేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ స్థానిక సమస్యలను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామక ృష బాబు ద ృష్టికి తీసుకువెళ్లి, పనులు తొందరగా ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామ సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, గ్రామ సంఘం అధ్యక్షులు యల్లమిల్లి సురేష్, కార్యదర్శి ఖాదర్ భాష, షరీఫ్ తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీను బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## రామవరం లే అవుట్ ను సందర్శించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ అభివ ృద్ధి చేస్తున్న ఆనందపురం మండలం రామవరం లే అవుట్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ మంగళవారం సందర్శించారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకున్న భూముల్లో లే అవుట్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎంఐజీ హౌసింగ్ కోసం వీఎంఆర్డీఏ సేకరించిన 260 ఎకరాల్లో ముందుగా రైతుల కోసం 80 ఎకరాల్లో లే అవుట్ పనులు ప్రారంభించారు. 200 గజాల విస్తీర?ంలో ప్లాటింగ్ చేసి రైతులందరికీ 80 అడుగుల రోడ్డు దగ్గర ఒకే చోట ప్లాట్లు ఇవ్వాలని రైతులు ఎమ్మెల్యే గంటాను కోరగా.. కమిషనర్ తేజ్ భరత్ అంగీకరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాథుర్, వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, జి. సుభాష్ చంద్రబోస్, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, గండ్రెడ్డి స్వామినాయుడు, రమేష్, ఎర్ర రాజు, పాండ్రంగి అప్పలరాజు, లొడగల వెంకట్రావు, సత్య వరప్రసాద్, బలిరెడ్డి మల్లికార్జునరావు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటం టాక్ కార్యక్రమాన్ని వీక్షించిన అధికారులు విద్యార్థులు



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన క్వాంటం టాక్ కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రసంగాన్ని అందించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అందించారు. విశాఖపట్నం నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం తరఫున ఇంజనీరింగ్ కళాశాల గౌతమ బుద్ధ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్, రెక్టర్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మశ్రీ పలువురు అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆర్.జి. పూజిత అనే విద్యార్థిని తన ఆలోచనలను పెంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ క్వాంటం కంప్యూటింగ్ (క్వాంటుం కంప్యూటింగ్) గురించి మాట్లాడుకుంటున్నారని, దానికి ఒక బలమైన కారణం ఉందన్నారు. క్లాసికల్ కంప్యూటర్లతో పోలిస్తే క్వాంటం కంప్యూటింగ్ అందించే అద్భుతమైన ప్రయోజనాలే దీనికి ప్రధాన కారణమన్నారు. క్లాసికల్ కంప్యూటర్లు వాటి పరిమితులకు చేరుకున్నాయని, క్వాంటం కంప్యూటింగ్ సరికొత్త అవకాశాలను సృష్టిస్తోందన్నారు. క్వాంటం కంప్యూటింగ్ యొక్క అప్లికేషన్లలో డ్రగ్ డిస్కవరీ ఒకటని, క్వాంటం కంప్యూటింగ్ వినియోగించడం వలన పరిశోధనల సమయం తగ్గుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2024లో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనేక మార్పులు వచ్చాయన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా క్వాంటం కంప్యూటింగ్ బి.టెక్ కోర్సును ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని ఇ.సి.ఇ విభాగంలో ప్రవేశపెట్టిందని చెప్పడానికి గర్వకారణంగా ఉందన్నారు. ఈ కోర్సులో 60% హార్డ్వేర్ మరియు 40% సాఫ్ట్వేర్ అంశాలు ఉన్నాయన్నారు. సాఫ్ట్వేర్ విభాగంలో అడ్వాన్స్డ్ ఏఐ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్ మరియు క్వాంటం ఇంటర్ఫేసింగ్ సాఫ్ట్వేర్ వంటి అంశాలు ఉన్నాయని, ఇవి విద్యార్థులకు ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల, క్వాంటం కంప్యూటింగ్ను మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, మెరైన్ వంటి అన్ని ఇతర ఇంజనీరింగ్ విభాగాలకు మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్ గా కూడా ప్రవేశపెట్టిందని మీకు తెలియజేయడానికి మేము ఎంతో సంతోషిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 50,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు వైజర్ క్వాంటం



కంప్యూటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' నిర్వహించడానికి సహకరించినందుకు గౌరవ ముఖ్యమంత్రి ఉన్నత విద్యా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' లక్ష్యాలకు అనుగుణంగా విద్యాసంస్థల్లో క్వాంటం కంప్యూటింగ్ విద్యను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించిందని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ను ప్రోత్సహించడంలో చూపిస్తున్న దార్శనికతకు, మద్దతుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోనే మొట్టమొదటిదగా మీరు తీసుకుంటున్న ఈ చొరవ ఆంధ్రప్రదేశ్ను ప్రపంచ సాంకేతిక పటంలో నిలుపుతుందని అన్నారు.

# గణిత శాస్త్రంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహణ



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 23, మేజర్‌న్యూస్:** భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవం 2025. ను పురస్కరించుకుని, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని గణిత శాస్త్ర మరియు అనువర్తిత గణిత శాస్త్ర విభాగాల సంయుక్తంగా "గణిత శాస్త్రంలో ప్రస్తుత ధోరణులు" కరెంటు ట్రెండ్స్ ఇన్ మాథమాటిక్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ అసాధారణ జీవితం మరియు ఆయన చేసిన పరిశోధనల స్ఫూర్తితో ఈ సదస్సును నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ హాజరయ్యారు. సదస్సులో భాగంగా గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ "గ్రీన్స్ ఫంక్షన్ మెథడ్స్ టు సాల్వ్ లాప్లేస్ ఈక్వేషన్" అనే అంశంపై ప్రసంగించారు. భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషిని నేటితరం తెలుసుకోవాలని, వారి వారసత్వాన్ని కొనసాగించే దిశగా విలువైన పరిశోధనలు జరపాలని సూచించారు. కోల్కతాలోని రామేవేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ సుకుమార్ అధికారి "ఎర్డ్లీ రామ్సే టైప్ థియరమ్స్" అనే అంశంపై విద్యార్థులకు, పరిశోధకులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు కాలానుగుణగా జరుగుతున్న శాస్త్రవిజ్ఞాన ప్రగతిని తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. పరిశోధన రంగంలో అడుగి డాలని యువతకు సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానంచేసి అభినందించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు ఆధునిక గణిత శాస్త్రంలో వస్తున్న మార్పులపై లోతైన అవగాహన కలిగించడానికి ఉపయుక్తంగా నిలచిందని విభాగాధిపతి ఆచార్య అనురాధ కామేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య పి.డి. ఎన్ శ్రీనివాసు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సును సోమవారం ఉదయం ఐఐటి గౌహతి కి చెందిన ప్రొఫెసర్ కె.వి. కృష్ణ ప్రారంభించి "వర్డ్-రిప్రజెంటబుల్ గ్రాఫ్స్" అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం డాక్టర్ ఎన్. రామకృష్ణ "అసింప్టోటిక్ రెగ్యులారిటీ ఆఫ్ పవర్స్ ఆఫ్ సర్టైన్ మోనోమియల్ ఐడియల్స్" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. మధ్యాహ్నం సెషన్లో ఐఐపీఈ, విశాఖపట్నం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. రామునాయుడు "వేర్ ఏ ఐ మీట్స్ కంప్రెస్డ్ సెన్సింగ్: ఎ టూ వే రివల్యూషన్" అనే అంశంపై ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో గణితం పాత్రను ఆయన వివరించారు. అనంతరం రెండు విభాగాల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.